5-6/2014 మే- జూన్ - 2014

# మాస్టర్ సి.వి.వి.

బి.ఆర్.టి.ఆర్. యోగ సమాచారము

(యోగ మిత్రులకు మాత్రమే)

గౌరవ సంపాదకులు : శ్రీ పి.ఎస్.ఆర్. శర్మ,

ఎడిటోరియల్ గైడ్ : శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి

ఎడిటర్ : శ్రీ జానపాటి నారాయణ మూర్తి

**విషయసూచిక**

| | |
|---|---|
| 1. సభ్యులకు విజ్ఞప్తి | 2 |
| 2. ప్రొసెస్ ప్రీ వ్యూ | 3-10 |
| 3. యోగము | 11-13 |
| 4. ఫస్ట్ ఆరిజన్ | 14-19 |
| 5. మా గురుదేవులు-మాస్టర్ జె.కె.యం. | 20-27 |
| 6. పిడుగురాళ్ళ యోగాస్కూల్ - ప్లాటినమ్ జుబ్లి ఫంక్షన్ | 28-29 |
| 7. మిత్ర వాక్యములు | 30-31 |
| 8. పదార్థము యదార్థమా కాదా? | 32-35 |
| 9. యం.టి.ఎ. లెటర్స్ తెలుగులో | 36-42 |
| 10. సింబల్స్ ఎక్స్‌ప్లనేషన్ (వివరణ) | 43-46 |
| 11. పరి ప్రశ్న - | 47-48 |
| 12. కర్మావలోకనం | 49-51 |
| 13. మనయోగము-పారిభాషిక వివరణ-ఫోర్స్ | 52-56 |
| 14. గ్రంధ పరిచయం | 57-59 |
| 15. ప్రత్యేక సాధన దినములు | 60 |

## భక్తి రహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక

12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ యోగా స్కూలు,

**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా. ఆం.ప్ర.

ఫోన్: 08649-252367, సెల్: 09849522671



## సభ్యులకు విజ్ఞప్తి

| | |
|---|---|
| 2014వ సం॥నకు సభ్యత్వ రుసుము | - రూ.150/- |
| జీవిత సభ్యత్వ రుసుము | - రూ.1500/- |

1సం॥ లేక 2 సం॥ లకు సభ్యత్వమును పొందగోరువారు పోస్టల్ యం.ఓ. ద్వారా పంపుచూ వారి చిరునామా తప్పనిసరిగ వ్రాయవలసినది. ఆన్‌లైన్ లో జమ చేయువారు

**SBH A/C No:62203042790, J.Narayana Murthy**

**IFSC code No: SBHY0020815**

**లో జమచేసి మాకు వారి అడ్రసు తెలియ చేయవలసినది. లేనిచో ఎవరు జమచేసినది గమనించుట కష్టము.**

**ఎడిటర్**

**జె.నారాయణమూర్తి**

అడ్రస్ :

**J. Narayana Murthy, Cell: 98495 22671,**

**12-118, Janapadu Road, Piduguralla - 522 413,**

**Guntur Dist., A.P.**

మీకు నిరంతరాయముగ పత్రిక పంపబడుచున్నది. సభ్యత్వ రుసుము పంపనివారికి కూడా ఇప్పటివరకు పత్రిక పంపబడుచున్నది. మీ అడ్రస్ వద్ద 2013 అని ఉన్న మీరు రెన్యవల్ చేయనట్లే. సభ్యులు కాదలచినవారు దయచేసి సభ్యత్వ రుసుమును పంపి పత్రిక మనుగడకు సహకరించవలసినది.

సభ్యులందరు వారి పేరు, అడ్రస్ మార్పు, వారి సెల్ నెంబర్లను 9849522671 కు SMS చేయవలసినది. పత్రిక పోస్ట్ చేసిన మీకు వెంటనే తెలియపరచుటకు వీలు కలుగును. గమనించవలసినది. E-mail అడ్రసు ఉన్నవారు వారి mail అడ్రసును తెలిపిన వారికి E-mail ద్వారా కూడా మన పత్రిక ను పంపగలము.

# ప్రాసెస్ ప్రీ వ్యూ
# మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్

గత సంచిక తరువాయి . . . .

**20.Form of wonder forty-five divisions fundamental. Forty-five pillars Furtherly workings fundamental**

45 డివిజన్స్ అంటే ఏవేవో మనము ముందుగా జూడవలసి ఉన్నది.

**fundamental = the base from which everything else develops; more important than anything else**

= మూల ఆధారము, ముఖ్య ఆధారము, ప్రధాన ఆధారము. ఈ ప్రధాన ఆధారము అనేది ఇండివిడ్యువల్ మొదలు అయిన బ్రహ్మ స్థానము నుండి మొదలు అవుతుంది. ఇది ఒక ఇండివిడ్యువల్ లో గల అన్ని ఆధారముల కంటే ముఖ్యమైనది. మిగిలిన అన్ని ఆధారములు దీనికి లోబడియే ఉండును. అన్ని ఆధారములు చేయు క్రియా విధానములను ఇది అజమాయిషీ చేయగలదు.

**Form = to begin to exist, to make some thing to begin to exist.**

పరబ్రహ్మ ఆవరణలో ఒక భావము కొంత మహాసూక్ష్మ ద్రవ్యరాశిని ఆవహించుట, హద్దులను ఏర్పరచుకొనుట వలన అది ఒక అస్థిత్వముగా పరిగణింపబడును. అలాంటి అన్‌మానిఫెస్టెడ్ స్థితి లోని ఒక అస్థిత్వము స్థూల రూపమును తీసు కొనుటకు ఫీలింగ్, ఫ్రేమింగ్, ఫార్మింగ్, ఫిగరింగ్ అను స్టేజెస్ ఉంటవవి. ఈ విధానములో ఫార్మ్ తయారగుట అనేది స్థూల స్థితికి ముందు స్థితి. అనగా ఒక స్థూలము యాస్ట్రల్ లెవెల్ లో ఉండు స్థితి. మనము చూచు విశ్వములో స్థూలమునకు అంతరముగా 10 ముఖ్య భాగములు లెవెల్స్‌గా ఉన్నవి. దానిని కాస్మిక్ సిస్టమ్ అంటారు. దీనినే బ్రహ్మాండము అంటారు. అదే విధముగా మానవ సిస్టమ్ కూడా 10 ముఖ్య భాగములుగా ఉన్నది. అనగా 10 శాఖలుగా ఉన్నది. ఈ పది శాఖలకు 10 ఉప శాఖలు ఉన్నవి. మొత్తము 100



శాఖలు ఉన్నవి. ఈ మొత్తమును కలిపి మానవ సిస్టమ్ అంటాము.







ఒక శాఖకు ఉపశాఖలు

ఈ మానవ సిస్టమ్, టెండర్ సిస్టమ్, ఫైనర్ సిస్టమ్ అని రెండు భాగములు. ఈ రెండు భాగములను విడదీయుచూ ఉన్న ఆవరణను "ఆరి జోన్" అని అంటారు.

ఆరిజోన్ లోని 10 శాఖలలో గల 7శాఖలు మాత్రమే కండెన్స్ అగుచున్నవి. అనగా ఫీలింగ్, ఫ్రేమింగ్, ఫార్మింగ్, ఫిగరింగ్ అనునవి రూపస్థితులను పొందు మార్గములో ఉన్నవి.

పైన పేర్కొన్న టెండర్ సిస్టమ్ లోని స్థూల, సూక్ష్మ, మానసిక ఆవరణలలో ఫిగరింగ్ వరకు నిర్మాణ కార్యక్రమము పూర్తి అయినది. ఆ పైన గల బుద్ధిక్ లెవెల్ లోని మహాపరనిర్వాణ లెవెల్‌లో ఫ్రేమింగ్ వరకు మాత్రమే పూర్తి అయినది. అక్కడ ఫారమ్ లేదు.

అదేవిధముగ ఫైనర్ సిస్టమ్‌లొని నిర్వాణ, పరనిర్వాణ, మహాపర నిర్వాణ శాఖలకు 6 ఉపశాఖలు రూపస్థితిని పొంది ఉన్నవి. బుద్ధిక్, నిర్వాణ, పరనిర్వాణ, మహాపరనిర్వాణ ఉపశాఖలలోని మహాపరనిర్వాణ శాఖలు రూప స్థితిని పొందిలేవు. అనగా మహాపరనిర్వాణా వరకు గల 7 శాఖలకు గాను పైనుండి 4 శాఖలకు మహాపరనిర్వాణ ఉపశాఖలలో రూపస్థితి లేదు. అందువలన ఒక సిస్టమ్‌లో మొత్తము రూప స్థితులు 45గా గుర్తించ వచ్చును.

ప్రతి రూప స్థితికి దాని మూలము నుండి ఒక ఆధారము ఉండును. ఆ ఆధారము తన నుండి తనలోని వండర్స్‌ను బయటికి నెట్టుటకు వాటిని కూడ గట్టి రూప స్థితులుగా (లేక వండర్స్‌గా) తన పైకి నెట్టుట జరుగును. ఒక సాంద్రత గల వాటిని ఒక లెవెల్‌గను, అంతకంటే తక్కువ సాంద్రత గల వాటిని ఆ తరువాతి లెవెల్‌గను నెట్టును. ఈ విధముగ 45 రకముల వండర్స్ రూప స్థితులు గా మూలము నుండి బయటకు వచ్చినవి. అనగా లోపల ఎక్కడనో ఉన్న అద్భుతములు పైకి తేలినట్లు అయినవియే అనేక రూపస్థితులు. సాంద్రత తగ్గిన రూప స్థితులు ఎక్కువ అద్భుత సామర్ధ్యము కలిగి ఉంటుంది.

**Form of wonder forty-five divisions fundamental.**



మానవ సిస్టమ్ లోని ప్రధాన ఆధారము ద్వారా ఏర్పడిన 45 రూపస్థితులలో ఫ్రీజ్ ప్రక్రియ ద్వారా ఏర్పడిన అద్భుత అంశములలను ఆ ప్రధాన ఆధారము తొలగించ వలసినది.

**Forty-five pillars Furtherly workings fundamental**

**Furtherly = further + lie + -ee ;**

**further =** తదనంతరము, ఇంతే కాకుండా ఇంకనూ

**lie =** హారిజాంటల్ లెవెల్ లో ;

**-ee=** మానవీయమైన నామ రూపములు కలిగిన

మానవీయమైన ఆ 45 రూప దశలలో గల అద్భుతములను తొలగించిన తదనంతరము, ఆ ఆధారములు, ఆ రూప స్థితులను ఇంకనూ పని చేయునట్లు చేయును.

ఈ నామము వలన మనకు అర్ధమగునది ఏమనగా ఈ శరీరము అద్భుతములను చేయుటకు రాలేదు. ఈ రూపముల ద్వారా ఇంకనూ చేయవలసిన కార్యక్రమము ఇంకా కలదు. దానిని నిర్వర్తించుటకు అవసరమైన సామర్ధ్యము ఈ నామము వలన మనకు చేకూరును. ఈ నామము చేయునప్పుడు అతి సూక్ష్మమయిన మహాద్భుతములు మనలోగుండా వెళ్ళిపొవుట జరుగును. ఈ విషయములను మనము గమనించుట కుదరవచ్చును. మనలో గుండా మహాపరనిర్వాణా వరకు గల రూప స్థితులలో గల అద్భుతములను తీసివేయుటకు ఇవ్వబడిన నామము.

- × × × × -

**21.Highest Sun sulpher meridean Suns working fundamental. Other column optic world working finish fundamental.**

ఈ నామములో "సల్ఫర్" అనే పదము వచ్చినది. ఈ పదము గతములో కూడా వాడబడినది. సల్ఫర్ సెల్ఫ్‌కు పట్టిన పాచి.

**sulphur = sul + phur**
**= sool +fur**
**= self + fur (పాచి)**

సెల్ఫ్ కు పట్టిన పాచి అనగా సెల్ఫ్ చుట్టూ ఉన్న అన్య పదార్ధము. ఆ అన్యపదార్ధములతో సెల్ఫ్ పొందిన అనుసంధానము వలన ఏర్పడిన వెలుగుల కిరణములు, కిరణముల ప్రకాశము, మొదలగు ప్రకాశముల బ్లేజింగ్‌లను సల్ఫర్ అంటారు.

**Highest Sun sulpher meridean Suns working fundamental.**

ఇక్కడ 'సన్' అని ప్రస్తావించుట వలన, మెరిడియన్ సన్స్ అని బహువచనమును ప్రస్తావించుట వలన ఒక ఇండివిడ్యువల్ సిస్టమ్ లో అనేక సూర్యునిలాగా వెలుగొందు స్థితులు అనేకము కలవు అని అర్ధమగుచున్నది. సిస్టమ్ లో అనేక తలములు ఉన్నవి. క్రితము నామమును వివరించుచూ ఇచ్చిన బొమ్మలో కేంద్రములను వాటి చుట్టూ ఒక ఆవరణలను చూపుట జరిగినది. అనగా కేంద్రములో ఉండు స్థితి పై ఆవరణ చిక్కబడుట వలన ఆ చిక్కబడినది ఇంకొక స్థాయిగా క్రిందకు నెట్టబడుట వలన ఏర్పడినది. దానికి శాఖలుగా ఉప కేంద్రములు ఏర్పడినవి. ఒక తలములోని ముఖ్య కేద్రము సూర్యుని మాదిరిగా ఆ తలములో ఆ ఆవరణలో ప్రకాశిస్తుంది. మిగిలినవి దానిచుట్టూ తిరుగుతూ దానికంటే తక్కువ స్థాయిగా ప్రకాశిస్తవి. ఒక సిస్టమ్‌లో ఇలాంటి సూర్యస్థాయిలు ఉన్నవి. ఇలాంటి సూర్య స్థాయిలు మెరిడియన్ స్థాయిలే. వీటిలో అతి ప్రాధాన్యత గల స్థాయిని హయ్యస్ట్ సన్ అంటారు.

ప్రతి స్థాయి చిక్కబడునప్పుడు అక్కడ గల మలినములను కూడా చిక్కబరచును. అందువలన అవి అనేక కిరణములుగా అయి ప్రకాశవంత మగును.

ప్రధాన ఆధారము ఇండివిడ్యువల్ సిస్టమ్ లోని హయ్యస్ట్ 'సన్' యొక్క మరియు మెరిడియన్ సన్ స్థాయిలలో గల సల్ఫర్ లను పని చేయునట్లు చేయును. ఈ విధముగ ప్రకాశవంతమయిన కేద్రములు ప్రధాన ఆధారము ప్రమేయము చేత పనిచేయును.



ఈ నామము వలన మనకు అర్ధమగునది ఏమనగా ఒక ఇండివిడ్యువల్ లో అనేక సూర్య స్థానములు ఉండి తమలొని మలినముల వలన ప్రకాశిస్తూ పూర్తి సిస్టమ్‌ను ఒక క్రియా రూపముగా ప్రధాన ఆధారము ద్వారా పనిచేయుచున్నది అని అర్ధమగుచున్నది.

**Other column optic world working finish fundamental.**

**column** = నిలువు వరస; నిలువు స్తంభము; నిలువుగ నున్న ఆధారములు; వర్టికల్ ఆధారములు

ప్రతి ఇండివిడ్యువల్ తన ఫార్మేషన్ తన హయ్యర్ నుండి ఫారమ్ అగుట మొదలవుతుంది. అక్కడ కాస్మిక్ కలయిక ఉండదు. ఫార్మేషన్ అగుట అనగా ఒక ఆవరణను కేంద్రము వైపునకు కుంచించుకొనుట, కుంచించుకొనుట వలన ఏర్పడ్డ చిక్కబడిన ద్రవ్యరాశిని తన లోనే ఇంకొక తలమునకు క్రిందికి నెట్టుట, ఆ నెట్టబడిన దానికి పైలెవెల్ ఆధారమగుట జరుగును. కాస్మిక్ లెవెల్ లోనికి వచ్చిన తరువాత కూడా ఇదే విధానము జరుగును. ఇక్కడ చిక్కబడు ద్రవ్యరాశి మిశ్రిత ద్రవ్యరాశిగా ఉండును. కాస్మోస్ కు పైన సొంత కాంతి కిరణములు ఉండగా కాస్మోస్ లో మాత్రము మిళిత కిరణములు ఉండును. ఇవి రెండూ కూడా నిలువు స్తంభాకార ఆధారములే.

ఈ ఇండివిడ్యువల్ ను పనిచేయించు ప్రధాన ఆధారము మిగిలిన కాంతి నిలయ ఆధారములయిన ప్రపంచమునుండి వెలువడు ఇతర కాంతి ఆధారములను అనగా స్వంతము కాని ఇతర సెల్ఫ్‌ల తో గల అనుసంధాన ఆధారముల వర్కింగ్‌ను పూర్తి చేయును. అనగా వాటి క్రియా విధానమునకు ముగింపు పలుకును.

మిగిలిన ఆధారముల వెలుగులను లేకుండా చేయుట వలన ఒక ఇండివిడ్యువల్ లో జరుగు క్రియా విధానములు ఎలాంటి అడ్డంకులు లేకుండా త్వరిత గతిన జరుగును,

ఈ నామము వలన ఒక ఇండివిద్యువల్ ఆవరణలో ఇతర ప్రమేయములు క్రియా విధానములను లేకుండా చేసినందువలన స్వతంత్రముగ త్వరిత గతిన ఉన్నతిని పొందగలదు.

పైన పేర్కొన్నట్లుగా రెండు రకముల ఆధారములు నిలువు స్తంభాకార ఆధారములే అగుట వలన ఇండివిద్యువల్ లోని అనేక లెవెల్స్ లోని అస్థిత్వముల మనగడకు రెండూ ఉపయోగకారులుగనే ఉండుట వలన రెంటిలో అల్ప సామర్థ్యపు కాస్మిక్ ఆధారములను తొలగించుట వలన అస్థిత్వముల మనుగడకు వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు.

ఇండివిద్యువల్ అస్థిత్వములు పైనుండి క్రింది వరకు అనగా హయ్యస్ట్ నుండి లోయస్ట్ వరకు దైవత్వమును పొంది ఉన్నవనుట జరిగినది. ఇప్పుడు మనలోని కాస్మిక్ దైవీయ ఆధారములను తొలగించిననూ దాని క్రియా విధానములో మార్పు రాదని ఈ నామము వలన తెలియు చున్నది.

దీనినిబట్టి విశ్వ జనీయ దైవీయ శక్తులమీద ఈ నూతన యోగ సాధకులు ఆధారపడ వలసిన పని లేదు అని తెలియుచున్నది.

- × × × × -

**22. Highest column ordinary truth actions fundamental**

**Ordinary column origin truth orders column fundamental.**

**truth** = మహా శూన్య లెవెల్ లోని ద్రవ్య రాశిని మాత్రమే సత్య పదార్ధము అని అంటాము. మిగిలిన అన్ని లెవెల్స్ లోని ద్రవ్య రాశి అంతా ఎంతో కొంత కుంచిచబడిన మహాశూన్య ద్రవ్యరాశియే. కుంచించబడిన ద్రవ్యరాశి స్థితి విభజనకు గురికానిది నిత్యత్వమును పొందలేదు. అందువలన అదియే సత్యము.

**Highest column ordinary truth actions fundamental**

హయ్యస్ట్ కాలమ్ లో పనిచేయు ద్రవ్యరాశి మొత్తము మహాశూన్య



ద్రవ్యరాశియే. అదియే సత్యమైన సాధారణ ద్రవ్యరాశి. ప్రధాన ఆధారము వలననే హయ్యస్ట్ (ఇండివిద్యువల్ లోని అతి ముఖ్య ఆధారము) తనలోని సాధారణ నిత్య ద్రవ్యరాశి క్రియా విధానములను అమలు చేయును. ఎప్పుడయితే కాస్మిక్ ద్రవ్యరాశి క్రియావిధానములను పూర్తి అగునట్లు చేసినామో అప్పుడు ఫండమెంటల్ ద్వారా ప్రేరితమైన నిత్య సత్య ద్రవ్యరాశి పని చేయుట ప్రారంభించును.

**Ordinary column origin truth orders column fundamental.**

**column fundamental =Fundamental column=** ప్రధాన ఆధారముగా ఉన్న వర్టికల్ వరుస (ధార) .

**orders truth =** సత్య పదార్ధము ఆజ్ఞాపించుచున్నది.

**ordinary column origin =** సాధారణ (కాస్మిక్) ఆధార వరుస (ధార) మొదలు.

ప్రధాన ఆధారముగా ఉన్న వర్టికల్ ధార కాస్మిక్ ధారను విడుదల చేయు మూలమును ఆజ్ఞాపించి కట్టడి చేయుచున్నది. ప్రతి ఇండివిద్యువల్ సిస్టమ్ లో వారి సొంత ఆరిజిన్ ఒకటి ఉంటుంది. ఇది వారి హయ్యస్ట్ ఏర్పడిన తరువాతనే ఏర్పడుతుంది. ఇది పిట్యూటరీ ద్వారానే ఏర్పడుతుంది. అదే విధముగ ప్రతి ఇండివిద్యువల్ కు కాస్మిక్ టచ్ వచ్చిన తరువాతనే కాస్మాస్ కు సంబంధించిన ఒక ఆరిజిన్ వాళ్ళ సిస్టమ్‌లో ఏర్పడుతుంది.

కాస్మిక్ ఆరిజిన్ క్రియా విధానములు మొత్తము ఈ ఆరిజిన్ నుండియే ప్రేరితమగును. అందువలననే ఈ నామము ద్వారా కాశ్మిక్ ఆరిజిన్ క్రియా విధానములను కట్టడి చేయుట గురించి ఆజ్ఞాపించుట జరిగినది.

ఈ విధానము వలన డైరెక్ట్ లైన్ యాక్టివిటీని ఆపివేసి, న్యూడైరెక్ట్‌లైన్ యాక్టివిటీని ప్రవేశపెట్టుట జరిగినది.

- × × × × -

మిగతా. . . . మా రాబోవు జంచికలో

# యోగము

## మాస్టర్ సి.వి.వి. నమస్కారమ్

**ఈ** యోగమునకు నియమము నిష్టయు అక్కరలేదు. నిద్రింపకుండా స్థూల ప్రజ్ఞకు భంగము కలగకుండా శరీరమందలి వ్యాపారమును జాగ్రత్తగా గమనించుట మాత్రము చాలా ముఖ్యము. దీనిని ఎవరైనను గురుదేవుల అనుగ్రహమున సులభముగా అభ్యసింపవచ్చును. మనసుకు మూలముగ వుండు అహంకారము నశించిన చోట ఆత్మనిష్ఠ సిద్ధించును. వెంటనే జీవుడు వేరు పరమాత్మ వేరు అనుభేద భావము పోయి ఆత్మ దర్శనము, బ్రహ్మదర్శనము సిద్ధించును. ఇట్లు తనను తాను గుర్తించుటయే బ్రహ్మసాక్షాత్కారము. స్థూల ప్రజ్ఞ వీడకుండా బ్రహ్మజ్ఞానము పొందినచో ప్రళయమందైనా తనను తాను రక్షించుకొనవచ్చును. మనలో మనము చూసుకొనుట ముఖ్యము. ఆత్మ దర్శనము వల్లనే బ్రహ్మమును దర్శింపవచ్చును. మూత్రకోశము, పురీషకోశముల నడుమలో లెవెల్‌లో (బాటంలో) వున్న కుండలిని యందున్న పరబ్రహ్మము నేనే అని మాస్టరుగారు నుడివిరి. కుండలిని శక్తి ఉన్న స్థలమును మూలాధారమని అందురు. ఆ పదమును ధారమూలము అని మార్చి చదివిన మెరుపువలె సృష్టి రహస్యము గోచరించగలదు. బ్రహ్మము అనగా అంత్యము లేనిది. రూపము లేనిది. అంతటా నిండి ఉన్నది. సమస్త శక్తులను పొందియున్నది. మనోతీతమైనది. బుద్ధికతీతమైనది. ఎవరిచేతను కనిపెట్టదగినది కాదు. ఇట్టి దానినే బ్రహ్మము అందురు. కర్మను నశింపజేసి పరమాత్మను జేర్చునది యోగము. మనము యోగసాధన చేసి సంపూర్ణముగా సిద్ధి పొందునంతవరకు మానవ జన్మమును పొందుచున్నాము.

బ్రహ్మమునుండి వచ్చు ప్రాణశక్తిని ఎడబాటు లేకుండా ఏకధారగా పొందుటయే మోక్షము. జీవాత్మ యోగ సాధనవల్ల తాను వచ్చిన మార్గమును తెలుసుకొని బ్రహ్మమునుండి వచ్చు ప్రాణశక్తిని ఏకధారగా పొంది స్థూలశరీరము నశించకుండా తనలో నిలుపుకొనుటయే మోక్షము. ఎవరైతే యోగసాధనవల్ల బ్రహ్మము నుండి వచ్చు ప్రాణశక్తిని ఎల్లప్పుడు ఒకే ధారగా భూమికి తీసుకొని



వచ్చి స్థూల దేహము నశించకుండా ప్రాణశక్తిని నిలుపుకొనునో అతడే నిజమైన మోక్షమును పొందగలడు. అతని ద్వారా సమస్త జీవరాశులు మోక్షమును పొందగలవు. అంతవరకు మోక్షము లేదు. అతని శరీరము ఎన్నటికిని నశించదు. అతనికి ఆహారము అవసరము (లేదు) వుండదు. బ్రహ్మము నుండి వచ్చునట్టి ప్రాణశక్తిలో శరీరమునకు కావలసిన పదార్థములన్నియు వుండుట వలన బాహ్య పదార్థములు అవసరము ఉండదు. యోగసాధన వల్ల ప్రాణశక్తిని ఎల్లప్పుడు పొందగలిగిన వారికి బయటనున్న వస్తువులతో పనిలేదు. ఈ యోగ సాధన చేసి మాస్టరు సి.వి.వి.గారి ద్వారా శాశ్వత శక్తులను పొందుదురుగాక. బ్రహ్మమనగా పూర్ణత్వం నిత్యము అధికముగా పెరుగునటువంటిది. పూర్ణత్వం పొందుటకు, అధికంగా పెంపొందుటకు మనమందరమూ ఈ విశ్వము యావత్తున్నూ శ్రమపడుతున్నాం.

ఈ విశ్వ సంసారములో మనం నిలచి యుండుటకు వచ్చితిమిగాని నశించుటకు కాదు. “స్థితి” లేక “ఉనికి” అనేది ఒక ప్రబల సత్యం. ఇది మనం గ్రహించవలసిన ముఖ్య సిద్ధాంతము. ఈ శరీరమనే గుడారము మన “వాస్తవ ఆత్మ”కు తగు ఆలయముగా ఉపయోగింపలేదు. మన ఆత్మకు తగు ఆలయ నిర్మాణము చేయవలెనంటే మానవుడు యోగ సాధనవల్ల తనలో నుంచే తన ఆత్మకు స్వశరీరమునకు భేదములేనట్టి దానిని తనకు కావలసిన స్థూల స్వరూపమును తానే సృష్టించుకొనవలసియున్నది. అప్పుడే అతడు నిజమైన ముక్తుడు లేక సృష్టి చేయగలవాడు, స్వాత్మానుభూతుడు అగుచున్నాడు. ప్రతి వ్యక్తికి నిత్యత్వమును పొందింపగల జీవితోత్తేజమును ఇచ్చుట ఈ నూతన యోగ విధానము యొక్క పరమార్థమయి ఉన్నది. తనలో అందరను, అందరిలో తనను చూడగలుగుటయే నిజమైన యోగము. సి.వి.వి (CVV) మనలో మనలను చూచుట. ఆత్మజ్ఞానికి జన్మ కర్మ బంధములు యేమీ చేయలేని స్థితిలో వుండును. అట్టి స్థితినే ముక్తి అనెదము. అట్టి యోగ్యత లభించిన సాధకుడు దివ్యశక్తులను తనవైపు ఆకర్షించుకోగలడు. ఆ వచ్చే శక్తులను గ్రహించుకో గలడు. ఆ దివ్యజ్యోతులు అతనిపై ప్రవర్తిల్ల గలవు. అట్టివాడు నిజముగా దివ్యపురుషుడు. మనము చేరవలసిన గమ్యము (అదే). నేను అన్నది బంధము. నాకు ఇది కావాలి అది కావాలి అనేది యోగము

కాదు. (తపస్సుకాదు). ధ్యానము కాదు. ముక్తి అసలే కాదు. తను తనచుట్టూ వుండే ఇతర జీవులన్నీ ఆ పరమాత్మ స్వరూపమేనని తనలో అందరిని చూడగలవానికి ఆత్మానుభూతి కలుగును. ఆ అనుభూతి వలన ఆత్మజ్ఞానము కలుగును.

యోగములో మన ప్రజ్ఞ మనలో వుండగానే ఆ దివ్యానుభూతి మనలో నెలకొనాలి. మనం ఎదుగవలె. మన వ్యక్తిత్వం అలాగే వుంటూ దివ్యానుభూతి మనకు లభించాలి. వ్యక్తిత్వంలోనే సమిష్టి భావం నిలువవలెను. అది ఈ యోగం. అట్టి సిద్ధికి మృత్యువులేదు. రాదు. యోగశక్తి ఆది బ్రహ్మమునుండి వచ్చినందువలన కుండలిని చేత పనులు చేయించగలదు. కుండలినిలోకి ప్రవేశించే యోగ్యత దీనికే ఉన్నది. కుండలిని అందలి ట్రిపుల్ ముప్పేటగా ఒకటిగా భావించబడుతున్నది. అసలు కుండలిని అంటే ఏమిటో స్పష్టంగా ఇంతవరకు ఎవరు ఎరుగరు. విడమరచి ఎరుక పరచగలది ఈ యోగము ఒక్కటే. ఈ యోగమహత్తరశక్తి వల్ల కుండలిని గూర్చియే కాక కుండలినికి ఆధారమైన ఆది బ్రహ్మమును గూర్చి తెలుసుకునేందుకు వీలు కలుగుతుంది. ఈ యోగము మానవ లోకమునంతకూ ముక్తిని ప్రసాదించునది. సి.వి.వి. (CVV) అను బీజాక్షరములు ఆది బ్రహ్మమును స్ఫురింపచేయుచున్నవి. ప్రతివ్యక్తికిని నిత్యత్వమును పొందింపగల జీవితోత్తేజమును ఇచ్చుట ఈ నూతన యోగ విధానము యొక్క పరమార్థమయి ఉన్నది. నన్ను నమ్మి నేజెప్పినట్లు చేసిన వారిని నాయంతటి వారినిగా జేతునని అభయమిచ్చిన ఆది బ్రహ్మము సివివిగారు. (అదియే భృక్తరహిత తారక రాజయోగ అంతర్భావము)

అందరం బాగుండాలి.

సేకరణ

ఆవుల విజయరెడ్డి

సెల్ నెం. 9676950261

యోగసెంటర్- మాచర్ల



# FIRST ORIGIN
## under Master's view
**(from Master C.V.V. 's explanation)**

గతసంచిక తరువాయి . . . . . . .

**"Meezi" "మీజి"**

యోగము యొక్క లక్ష్యమును తెలుపుటకు మాస్టరుగారు "మీజి" అనే పదమును వాడి దాని గురించి ఈ క్రింది మాటలను చెప్పిరి. వారు చెప్పిన మాటలు యదా తధముగ

Involution is a stage preceeding evolution. Again for involution some activity must have been shown in the preceeding inactivity ground.

Ground is unlimitted. Involution means focussing into a ground of certain activities, all trying to meet into a point. This centre should be the cause of manifestation.

"Let us imagin an infinite and absolute vacum. Any activity is a movement with in space. A ground of manifestation is thus always limitted by this absolute space. With in this infinite space there was some activity which has emanated and returned to a point, which (activity) is called "**Meezi**". As to how this activity proceeding from a point turned back from opposite directions, and how the space is filled will be dealt with in A Course."

ఈ పై మాటలను అర్ధము చేసుకొనుటకు ప్రయత్నిద్దాము. ఎబ్సల్యూట్ అంటే ఏమిటో గత సంచికలలో వివరించుట జరిగినది. ఆ ఎబ్సల్యూట్ ఏవిధముగ పరిణామ క్రమములో ప్రవేశించి పరిణామములో తన గతిలో తాను ఏవిధముగ రూపాంతరము చెందినదో మనము తెలుసుకొనవలసి

ఉన్నది. అది వేరే విషయము.

ఈ అనంత కేవల నిరన్వయ ఖాళీ స్థితిని ఊహించుకొని అందులో ఒక చైతన్యము మొదలైనది అనుకొనుము. ఆ చైతన్యము ఆ అనంతములో ఒక స్థితియే. ఆ స్థితి అనంతములో ఒక హద్దులు గల అవస్థయే. ఆ హద్దులు గల అవస్థ ఆనంతము లో ఒక స్థలము లేక భూమి లేక ఆధారము ఆ చైతన్యము ద్వారా అక్కడనే కలదు. ఆ చైతన్యము అక్కడనే మొదలైనది. అనగా దాని ఆధారము ఆక్కడనే మొదలయినది. అది అక్కడ ఒక స్థిరత్వమును పొందవలసి ఉన్నది. అది అక్కడ స్థిరత్వమును పొందుట కొరకే అక్కడ గల ఆధారమును కొనసాగించు కొనుచున్నది. కొనసాగించు కొనుచున్నది అనగా అక్కడ ఏర్పడిన మొదటి ఆవరణ లోనే తన ప్రమేయము కొనసాగుచున్నది. ఈ ప్రయత్నములో తను అనేక పరిణామములను పొందును. అన్ని పరిణామములు పూర్తి చేసుకొనిన తరువాత అది తన పరిణామమును అక్కడనే అంతము చేసుకొని ఇక పరిణామము అవసరము లేని స్థితికి చేరవలయును. ఆ యాక్టివిటీ ఎక్కడ మెదలైనదో అదే అసలు గ్రౌండ్. అనగా ఇది తన చైతన్యమును ఎక్కడ మొదలిడినదో అక్కడకు పరిపూర్ణావస్థతో చేరవలసి యున్నది. ఈ విధానమును జరుపు చైతన్యమును మాస్టరుగారు “మీజీ” అని అన్నారు. వారు ఈ పదమును వాడుటలో గల భావమును మనము పరిశీలించవలయును. వారు వాడిన పదములు ‘ఎనమటోపియా’ అనగా భావగర్భితమగు పదములు అని అర్థము. మరి ఈ పదమును అర్థము చేసుకొనుటకు ప్రయత్నిద్దాము.

**Meezi :** మీజి **:**

**Meezi =me -ize-i=** మీజి

**-ize = to become**

**Meezi =me -ize-i = "me" to become " I "**

పైన చెప్పిన వివరణను బట్టి **"me"** అనేటటువంటిది జీవావరణలొ అనగా విశ్వములో ఉన్నది. అది తన మొదటి స్థానములో **" I "** అవవలసి



ఉన్నది. ఇక్కడ **to become** అనుట వలన అది తనకు తానే మార్పు చెందవలసి ఉన్నది.

జీవావరణలోని **"me"** అనే టటువంటిది తను తన అంశల బిగిన్ స్థానములో **" I "** అగుటకు అవసరమైన చైతన్యమును “మీజీ” అంటారు. ఈ యాక్టివిటీ ఒక బిందువునుండి బయలుదేరి మరల వెనుదిరిగి అక్కడకు చేరినది, ఆ మొదటి స్థలమును ఏవిధముగ నింపి పూర్ణత్వమును సాధించినది **"A"** కొర్సులో వివరింపబడినది. అనగా ఆరీ, సింపుల్, ఆర్డర్ కోర్సులలో వివరింపబడినది.

ఇక్కడ చెప్పబడిన మొదటి స్థలము నిర్వికార అనంత స్థితి అగుట వలన మనకు ఏర్పడ వలసిన స్థిర తత్వము ప్రస్తుతము మనము ఉన్న పాంచభౌతిక భూమి కాదు. నిత్యత్వము గల సత్యలోకమే గాని భూలోకము కాదు.



ప్రతి అస్థిత్వము పరబ్రహ్మ ఆవరణలో మొదలయి దానినుండి కొంత భాగము పరిణామము కొరకు దాని బాహ్యము కాస్మిక్ అంతరము అయిన ఎనర్జీ ఫీల్డ్ లోనికి వచ్చినది. అది ఇక్కడ తన పరిణామమును మొదలు పెట్టును. ఈ విధముగ మొదలు అయిన పరిణామము కాస్మిక్ ఫీల్డ్ లో మొదలు అయి ప్రొలాంగ్ అయి గమ్యమును చేరవలసి ఉన్నది. అది ఈ విధానములో ప్రొలాంగ్ అగుటకు తన అస్థిత్వమును ఒక దాని తరువాత ఒకటిగా ఏర్పరచుకొనును. ఇది హింట్ బోర్డర్స్‌లో ప్రయాణించుట వలన ఆ హింట్ బోర్డర్స్‌కు బెంట్ లక్షణము ఉండుట వలన తను తన ప్రొలాంగ్ లో తన అస్థిత్వములను ఒకదాని తరువాత ఒకటిగా లెవెల్స్‌గా ఏర్పరచుకొనుచూ తన చుట్టూ తాను తిరుగుచూ, ఒక కేంద్రము చుట్టూ తిరుగును. ఆ విధముగ అది తన ప్రొలాంగ్ లో తన మొదటి స్థానమునకు వచ్చును. ఈ విధముగ వచ్చుటకు అవసరమైన యాక్టివిటీని “మీజీ” అంటారు.

ఈ “మీజీ” అనే యాక్టివిటీ తను ఏర్పరచుకొనే తన ప్రతి అస్థిత్వములో ఉంటుంది. ఆ ఏర్పరుచుకునే అస్థిత్వము కాస్మిక్ ఫీల్డ్‌లో అయినను, లేక ప్యూర్ లెవెల్స్‌లో అయినను ఉంటుంది. ఇదియే ఇవల్యూషన్‌గా ఇన్వల్యూషన్‌గా పని చేస్తుంది.

"A" కొర్సు సందర్భముగ వారు చెప్పిన మాటలు

**A course:**

**Upto K Own force actions i.e. K.**

**From K. upto Rupa i.e. Moolaprakrithi This is A course.**

**A course** అని పై మాటలను మాత్రమే చెప్పిరి. అనగా పై మాటల ప్రకారము “మీజీ” అనే టటువంటిది రెండు భాగములు చేయబడ్డది. మొదటి భాగము కుండలిని వరకు, రెండవ భాగము రూప స్థితులవలకు. మొదటి భాగములో **Upto K Own force actions** ఉంటవి. అనగా పరబ్రహ్మ ఆవరణలోని బిగిన్ నుండి కుండలిని వరకు సొంత ఫోర్సుల క్రియా విధానము ఉంటుంది. కుండలిని నుండి రూపము వరకు మూల ప్రకృతి అనగా ఎనర్జీ



ఫోర్సు పని చేస్తుంది. కాస్మిక్ ఎనర్జీ, దాని రూపాంతరములు పని చేసి కాస్మిక్ మానిఫెస్టేషన్ లో పరిణామమును పొందును. ఈ పరిణామ క్రమమును **A course** అంటారు.

ప్రస్తుతము మనకు గల శాస్త్ర అవగాహన మొత్తము కాస్మోస్ లోని రూపము తీసుకొను పరిణామ క్రమమునే చెప్పుచున్నది. కుండలిని వరకు పని చేయ వలసిన క్రమమే పరిణామ క్రమము. ఆ పైన జరుగ వలసిన **Own force actions** గురించి చెప్పుట లేదు. రూప స్థితుల అంతరముగ కూడా ఇంకా జరుగ వలసినది ఉన్నదని మెరిడియన్ నెం.20 లో చెప్పబడినది. ఇప్పుడు మన యోగము ఈ విధానమును గురించి చెప్పి ఆ విధానమును మనలో ఏవిధముగ జరుపవలయునో ఆ విధముగ జరిపించుటకు తనే బాధ్యత వహించి చేయించుచున్నది.

ఇప్పుడు మన యోగము అసంపూర్తిగ మిగిలిన **A course** ను అనగా చిల్‌నెస్ నుండి లిబరేషన్ అసంపూర్తిగా ఉన్నదానిని, ఇప్పటి వరకు మొదలు పెట్టని **K. course** ను రెంటిని పూర్తి చేయుటకు వచ్చినది.

ఈ రెండు పనులు పూర్తి అయిన కానీ ఈ “మీజీ” వర్కు పూర్తి కాదు.అనగా ఈ రెండు పనులకు అవసరమైన సామర్ధ్యము లేక యాక్టివిటీ తన మొదటి స్థితి నుండి తన ప్రతి స్థితిలోను దాగి ఉన్నది. ఈ సామర్ధ్యమునే “మీజీ” అంటారు. అందువలననే ఈ కాస్మోస్ లోని అస్థిత్వముల కారణము కాస్మోస్ లో లేదు అనుట జరిగినది.

**Upto K Own force actions i.e. K.**

K వరకు ఆ కుండలినికి సొంతమైన ఫోర్సు క్రియా విధానములు పని చేయును అని అనుటలో కుండలినికి అంతర్భాగముగ సొంత ఫోర్సు ఒకటి ఉన్నదనియు దానికి అది పనిచేయుటకు కొంత నిర్ణయింపబడిన విధానము కలదనియు తెలియు చున్నది. ఆ విధానమునే మాస్టరుగారు తన అనేక కోర్సులుగా మనకు ఇచ్చి ఉన్నారు. ఆ సొంత ఫోర్సు తన ఆది నుండి

అనేక అస్థిత్వములుగా అనేక లెవెల్స్ లో అనేక వేగ వంత సూక్ష్మాతిసూక్ష్మ స్థితులుగ ఉన్నవి. ఆ అన్ని లెవెల్స్‌లో ఆ అస్థిత్వములకు ఒక మొదలు (బిగిన్), ఒక ప్రొలాంగ్ (ముందుకు సాగు తనము), ఆ విధముగ ముందుకు సాగి మరల మార్పులను చేసుకొని అక్కడకు (తన మొదలును) చేరుటకు అవసరమైన మీజీ యాక్టివిటీ కూడా అందులో కలదు. ఆ అస్థిత్వములో నిర్ణయింపబడిన కార్యములు అయిన తరువాత తను ఏ మీజీ ఫోర్సు తో అక్కడకు వచ్చినదొ అదే ఫోర్సుతో తన హయ్యర్ లెవెల్ కు చేరుటకు అవసరమైన సామర్ధ్యము తనలో గల మీజీ ఫోర్సు ద్వారా తను ఆ లెవెల్ కు చేరును. అనగా తను తనలో నిర్ణయింపబడిన ప్రొగ్రామ్‌ను పూర్తి చేసుకొని పరిపూర్ణత్వముతో తన ఆది అయిన బ్రహ్మపురికి చేరును.

అదే విధముగ కాస్మిక్ ఫీల్డ్‌లోని A కోర్సులో కూడా అనేక లెవెల్స్ కలవు. అవి పరమాత్మిక్ లెవెల్, ఆత్మిక్ లెవెల్, అహంకారాత్మిక్ లెవెల్, స్టార్ లెవెల్ (తార లెవెల్) అవతార లెవెల్ (జన్మపరంపర) ఈ విధముగ గల అన్ని లెవెల్స్ లో బిగిన్, ప్రొలాంగ్, మీజీ అను స్టేజ్ లు ప్రతి స్థితిలోను కలవు. ఈ మీజీ వర్క్ కు గల ప్రాముఖ్యమును మనము ప్రతి పనిలోను గమనించ గలము.

మనము ఒక వస్తువును చూచుచున్నాము అనిన మనలోని కాన్షస్‌నెస్ మన దృక్ ఇంద్రియము ద్వారా తను తన ప్రయాణమును మొదలు పెట్టి ఆ వస్తువు వరకు ప్రయాణించి(ప్రొలాంగ్ అయి) అక్కడినుండి తిరిగి తన మొదటి స్థితికి వచ్చి (మీజీ ద్వారా)ఆ జ్ఞానమును తనలో స్టోర్ చేసుకొనును. మిజీ అనేది ప్రతి పనిలో ఉంటుంది అనేదానికి ఒక ఉదాహరణ.

మనము మరల మన గమ్యస్థానము చేరుటకు ఈ “మిజీ” అనేది ఎంత అవసరమో తెలుసుకున్నాము.

మిగతా . . . . . .రాబోవు సంచికలో



# మా గురుదేవులు - మాస్టర్ జె.కె.యమ్.

జానపాటి నారాయణమూర్తి

గతసంచిక తరువాయి . . . . . .

సాధకులందరితో మైత్రీ భావముతో వ్యవహరిస్తూ వారి ఆధ్యాత్మిక వికాసమునకు తోడ్పడెడివారు. “కలుపుకొనిపో” అని అన్నవారి గురువుగారి మాటను వారు పాటించిరనుటకు వారి శిష్యుల మయిన మేము అందరము సాక్షులమే. వారు పిడుగురాళ్ళ యోగాస్కూలును నడుపు కాలమున కానీ ఆతరువాతి కాలములో కానీ వారివద్దకు వచ్చెడి వారి శిష్యులకు, వారి గురువుగారి వద్ద చేరిన తోటి సాధకులకు, ఇతరుల వద్ద చేరి వారి సలహా సంప్రదింపులకు వారి వద్దకు వచ్చిన వారినీ ఎంతో మర్యాదగా పలకరించి, ముచ్చటించి, వారికి అవసరమైన సూచనలను ఇచ్చెడివారు. వారు వాటిని పాటించుట పాటించకపోవుట, పాటించి పరతత్వ అనుభవమును పొందుట వారి వారి కర్మబంధమును అనుసరించి ఉండును.

వీరు యోగసాధన మొదలు పెట్టిన తరువాత వారికి రెక్టిఫికేషన్ జరిగి సంపూర్ణ ఆరోగ్యము చేకూరెను. పిడుగురాళ్ల పంతులు గారు వీరిని అమితముగా ప్రేమించెడివారు. వీరు పంతులుగారి ఎడ భక్తి, గౌరవ, మర్యాదలతో మెలిగెడివారు. పంతులుగారిలో మాష్టరుగారు ఉండి వారిని నడిపించుచున్నారనే నమ్మకమును వారి జీవితాంతము వారు విడువకుండిరి. వారు అన్నివిధముల వారి గురువుగారి అడుగుజాడలలో నడిచిరి. పిడుగురాళ్ల పంతులుగారు శరీరము చాలించిన తరువాత పిడుగురాళ్ళ అమ్మగారు ఉన్నంతవరకు, ఆమె పర్మిషన్ తీసుకోకుండా వారు ఎప్పుడూ ఎవరినీ యోగములో చేర్చుకొనలేదు. ఆమె పర్మిషన్ లేకుండా వారు యోగస్కూలులో ఎటువంటి కార్యక్రమమును నిర్వహించి యుండలేదు. ఆమె వద్ద వారు ఎప్పుడూ వినయ విధేయతలతో ఎంతో అణకువగా ఉండెడివారు. ఆమె నోటినుండి వచ్చిన మాటలను తూచ తప్పక పాటించెడి వారు. అమ్మగారు

హాలులో మంచము మీద కూర్చొని ఉండెడివారు. వీరు పిడుగురాళ్ళ ఆశ్రమానికి వచ్చి భావి వద్ద కాళ్ళు కడుగుకొని, దేముడు గదిలోకి వెళ్ళి మాస్టరుగారి ఫొటోలకు, మాస్టరుగారి పాదుకలకు నమస్కారము చేసుకొని, హాలులోకి వెళ్ళి అమ్మగారికి నమస్కరించి, అక్కడ క్రింద కూర్చొని అమ్మగారి యోగ క్షేమములు అడిగి, వారు వచ్చిన పనిని విన్నవించుకొని, వారు ఆ రోజు ఏమి చేయాలనుకుంటున్నారో ఆ కోర్సుల వివరములు వారికి తెలిపి, వారి పర్మిషన్‌తో ఆశ్రమములో ఆ కోర్సులను సాధకులతో చేయించెడి వారు.

పంతులుగారు "మనవాళ్ళు భగవద్గీతకు నూతన అర్ధము చెబుతారు" అని అనేవారుట. వీరికి భగవద్గీత లోని శ్లోకములు చాలావరకు కంఠోపాఠముగ వచ్చును. కలప అడితీలో వీరి టేబులుమీద కాశీనాధుని నాగేశ్వరావు పంతులుగారి వ్యాఖ్యాన భగవద్గీత ఉండెడిది. అడితీకి వచ్చిన సాధక మిత్రులకు, వారి కష్టమర్లకు వారివారి అర్హతను, ఆద్యాత్మిక పురోగతిని, అవసరమును బట్టి భగవద్గీతలోని శ్లోకములను చదివి అర్ధమును, తగిన సామాజిక విశ్లేషణను చెప్పెడివారు. నరసరావుపేట చుట్టుపక్కల గ్రామములలోని ఆసాములు (రైతులు) వీరి కష్టమర్లు. ఆసాములనిన వీరికి ఎంతో గౌరవము. ఆసామి అంటే "ఆ సామి" (మాస్టర్ వెంకాసామి) అనే భావముతో ఉండేవారు. ఆసామి అబద్ధమాడడు, ఆసామి అబద్ధమాడితే ప్రపంచం నడవదు అనేవారు. వారు వీరి అడితీకి వస్తే వారినుద్దేశించి 'వీరు నాకు భోజనము పెట్టుటకు వచ్చారు" అనెడివారు. ఆ ఆసాములేమో మేము ఈ ఊరు వస్తే ఇక్కడకు రాకుండా పోము, ముఖ్యంగా వీరు చెప్పే మంచి మాటలు వినాలని వస్తాము అనేవారు.

ఒక రోజు ఒక కస్టమర్ నాపరాయి కొనుక్కోటానికి వచ్చారు. వారి యోగ క్షేమములు అడిగిన తరువాత మీరు ఏమి జపము చేసుకుంటారు అని అడిగారు. ఆయన నేను ఆంజనేయ స్వామి భక్తుడను. రోజూ హనమాన్ చాలీసా చదువుకుంటాను, కానీ ఈ మధ్యచేసుకోవటం కుదరటం లేదు అని అన్నాడు. ఆయన అడితీ నుండి వెళ్ళేలోపల నాలుగయిదు సార్లు మీరు చేసుకునే ప్రార్ధన



తప్పకుండా చేసుకోండి అని చెప్పారు. వారు వెళ్ళిన తరువాత గురువుగారిని నేను అడిగాను - ఏమండీ వారికి చెప్పినన్నిసార్లు ఎప్పుడూ కూడా మీరు మాకు చెప్పగా నేను చూడలేదు, ఎందుకు వారి మీద మీకు అంత శ్రద్ధ అని అడిగాను. దానికి వారు అతను చాల అనారోగ్యంగా ఉన్నాడు అందుకని అన్నిసార్లు చెప్పాను. పెద్దవాడు చెప్పాడు అని అతను తను చేసుకునే యోగము చేసుకుంటే కష్టాలు తగ్గుతవి అని నా ఆలోచన అని అన్నారు.

యోగములో చేరుటకు వీరికడకు వచ్చిన వారిని "నీవు ఎందుకు ఈ యోగములో చేరాలి అనుకొనుచున్నావు" అని అడిగెడివారు. చేరుటకు వచ్చినవారు చెప్పే సమాధానము, దానికి బదులుగా వీరు అనేమాటలు, ఆ వచ్చినవారు సాధకులుగా యోగము చేసుకుంటున్నంతకాలము ఆ సంభాషణ చేసిన వారిమనసులలో మెదులు తునే ఉంటుంది. అనగా వారితో మనము చేసిన మొదటి సంభాషణ వారి జీవితమును ప్రభావితముచేయునా అన్నట్లుగా ఉండును.

సాధకులతో వీరు చేయు సంభాషణ సాధకుల భవిష్యత్ ను నిర్దేశించునా అన్నట్లుగా తరువాతి కాలములో ప్రతిసాధకుడు గమనించును. అందువలన వారికి వాక్శుద్ధి ఉన్నట్లుగా అర్ధమగును. ఇవి అన్నియును వారిని శ్రద్ధతో, భక్తితో గమనించినవారికే అర్ధమగును. ఆ విధముగ గమనించుట సూక్ష్మ గ్రాహ్యులకే సాధ్యము.

వీరి దెగ్గిర ఇనీసియేషన్ తీసుకున్న చాలామందికి మొదటి రోజుననే ఈ యోగముయొక్క గొప్పతనమును గమనించతగ్గ అనుభవము వచ్చును.

వీరు అనేవారు " నాకు కొంచెము వారిఅంతరము చూచే అవకాశము ఇచ్చినచో నాకు వారిగురించి మొత్తము విషయము అర్ధమవుతుంది" అనేవారు.

వీరికి భవిష్యదృష్టి ఉన్నట్లుగ వీరితో అనుబంధము ఏర్పరచుకున్న వారికి అందరకు అర్ధమగును. వీరు అనేవారు " అంతా తెలిసినా తెలియనట్లుగా ఉండగలవాడికే ఆ దివ్య శక్తి తెలియచేస్తుంది" అని.

వారిని అనుసరించు వారిపై వీరికి ఎంత ప్రేమ ఉండినను, వీరికి వాళ్ళ భవిష్యత్ దర్శనమైనను, ఏమీ తెలియనట్లు జీవితాంతము గడుపుట వారి ప్రత్యేకత. వారు వారి జీవితము లో కొన్ని సార్లు టెన్షన్ లో కొన్ని రోజులు గడిపిన సందర్భములు కలవు. అట్టి పరిస్థితులలో వారు అంతరాళములో దాగిఉన్న విషయములను బయట పెట్టుట జరిగెడిది. వారు ప్రతిసాధకునకు, వారితోచేయు సాధారణ సంభాషణలలో వారికి అవసరమైన విషయములను, సూచనప్రాయముగ తెలియచేసెడివారు. వారు ఆవిషయములను తెలియచేయుపద్ధతి అందరికి అర్ధముకాదు. మనము వారితో గడుపు సమయములో వారు మనతో జోక్ గానో, లేక కథలుగనో, వారిగత అనుభవములను చెప్పుట ద్వారానో, ప్రస్తుత పరిస్థితులను విశ్లేషణ చేయుట ద్వారానో, మనము గ్రహించలేనంత సూక్ష్మముగ వారి సంభాషణలో చొప్పించి చెప్పెదరు. మనము ప్రత్యేక సందర్భములను గురించి సలహాలను అడిగినను వారినుండి సూచనలు మాత్రమే వచ్చును. ఆసూచనలను గమనించుట మనకుచాలాకష్టము. సూచనమాత్రము చేసెడివారు, మిగిలిన విషయమును వారి కర్మబంధమునకు వదిలివేసెడివారు. వారు మాత్రము మనకు చేసిన సూచనను, ఆతరువాత మనము ఆ సూచనను, పాటించినది, పాటించక పోయినది, ఆ తరువాత మనపరిస్థితులను గమనిస్తూనే ఉండేవారు. ఏది ఏ మైనప్పటికి, వారి ప్రత్యేక జోక్యముండేదికాదు. నేను ఒకసారి వారిని ఎందుకండీ, మీరు అంతా తెలిసికూడా ఇట్లా పట్టి పట్టకుండా ఉంటారు, మమ్మల్ని మలిచే బాధ్యత మీదేకదా!అని అడుగగా వారు చెప్పిన సమాధానము ఈ క్రిందివిధముగా ఉన్నది. "పిక్చరు కనబడుట నిజము, బ్రష్ నాచేతికి ఇచ్చారుకదా! అని నేను ఆ బ్రష్ ను సరిఅయిన సమయములో, సరిగా వాడకపోయిన ఆ పిక్చరు అసలు పాడవునేమో అని తగిన పరిస్థితులకొరకు వేచిఉండుట మంచిది" అని అన్నారు.

ఏ విషయములోను తొందర పడరు. సాధకులకు కోర్సులను ఇచ్చి వారిచేత చేయించుటకు గానీ, వారికితగిన సలహాలను ఇచ్చుటకుగానీ, ఎన్నోవిషయములను పరిశీలించి మాట్లాడెదరు. మనము వారిని మన స్వవిషయములో సలహా అడిగిన



వెంటనే వారి ప్రాపంచిక అనుభవముతో సలహాలను ఇవ్వరు. 'ఇప్పుడే కదా చెప్పావు' అనేవారు. మన అవసరమును బట్టి మన కర్మ పరిపక్వతను బట్టి, వారికి ఇన్‌ట్యూషన్‌గా వచ్చే ఆలోచనను మాత్రము మనకు అందించెడివారు. ఆ అందించుటము కూడా పైన మనము చెప్పుకున్నట్లుగా సూచన మాత్రముగనే.

ట్రూత్ ముందు ట్రిక్ నిలబడలేదు అని చెప్పెడివారు. వారి ముందు ఆటో రైటింగులు, పూనకపు విద్యలు, మొదలగు ట్రిక్ యాక్టివిటీలు రూపుదిద్దుకోనలేకపోవుట మాకు ప్రత్యక్షా నుభవమే.

# యోగప్రవేశము

పిడుగురాళ్ళ పంతులుగారి తరువాత ఈ యోగాస్కూలును శ్రీ జొన్నలగడ్డ కృష్ణమూర్తి గారు 1960 నుండి 1992 వరకు నడిపిరి. వీరు గుంటూరుజిల్లా నరసరావుపేట వాస్తవ్యులు. వృత్తి వారి పూర్వీకులనుండి వంశపారంపర్యముగా వచ్చుచున్న కలప వ్యాపారము. వారు గ్రాడ్యుయేట్ అయినప్పటికి కుటుంబ పోషణకు వంశ పారంపర్యముగ వచ్చిన వ్యాపారమునే ఎంచుకొనిరి. వీరు గ్రాడ్యు యేషన్ చివరి ఎగ్జామ్ వ్రాసిన మరుసటి రోజునుండే కుటుంబ పరిస్థితులరీత్యా వ్యాపార బాధ్యతలను చేపట్టవలసివచ్చినది. వీరుమితభాషి. వీరి సతీమణి ఆదిలక్ష్మి గారు చొరవగా, స్వతంత్రముగా, ఆప్యాయముగా మాట్లాడగల స్వభావముగల ఆవిడ.

జొన్నలగడ్డ కృష్ణమూర్తి గారు 1948 వ సం॥ డిసెంబరు లో వారికి 26 సంవత్సరముల వయస్సులో వారిసహధర్మచారిణి ఆదిలక్ష్మమ్మ గారితోకలిసి పిడుగురాళ్ళయోగాస్కూలులో పిడుగురాళ్ళ పంతులుగారి వద్ద ఈ యోగములో చేరిరి. వారు సాంఘిక, ఆర్ధిక, ఆధ్యాత్మిక విషయములయందు చాల నిక్కచ్చిగా ఉండెడివారు. వారు సహసాధకులయెడ మిత్ర భావముతో మెలిగెడివారు. పిడుగురాళ్ల పంతులుగారు పరమపదించినతరువాత వారితోటి సాధక

మిత్రులందరు ఆయనను సెంటరుమాన్ గా గౌరవించెడివారు. గౌరవించటమేకాక ఆ తరువాతికాలములో అనేకమంది ఆయనను సెంటర్ మాన్ గా అనుభవమును పొంది గుర్తించిరి. వారు రోజుకు 8 నుండి 10 గంటల కాలము సాధన లో గడిపెడివారు. వారు సాధనలో ఆసీనులై కూర్చుంటే మరల నమస్కారము వచ్చే వరకు వెన్నుపూస నిటారుగా ఉండి ఏఅవయవముకూడా కించిత్ మాత్రము కూడా కదలకుండా యోగసాధన చేసుకొనుట వారిప్రత్యేకత. అట్లు వారు కొన్నిగంటలపాటు సాధనలో ఉండుట వారికి ఆలవాటు. ఒకసారి శరీరమును మాష్టరుగారికి అప్పచెప్పి సాధనలోనికి ప్రవేశించినతరువాత దానిసంగతి వారేచూసుకుంటారు అని అనేవారు. వెన్ను పూసలో గడ్డపార దిగేసినట్లు ఉంటుంది అందువల్ల శరీరావయవములు కదలవు అనే వారు.

వీరు ఈ యోగములో చేరకముందు ఆంజనేయస్వామి భక్తులు. రోజూ హనుమత్ దండకము చదివెడివారు. వీరు హనుమంతుని గుడికి వెళ్ళి ఎలాంటి ప్రాపంచిక కోరికలు కోరక నాకు చావులేకుండగ చేయమని కోరుకొనేవారుట.

వీరి అన్నగారైన సూర్యనారాయణ గారి మామగారు యండపల్లి భుజంగరావు గారు. ఒంగోలు మాష్టరుగారి వద్ద ఉపదేశముపొందినారు. వీరు గురజాలలో ప్లీడరుగుమస్తాగా పనిచేపెడివారు. రోగములను నయముచేయుటకు వారిగురువుగారు వీరికిఅనుమతి నిచ్చిరి. యోగా ట్రీట్మెంట్ ద్వారా రోగములను నయముచేయుటలో వీరు సిద్ధహస్తులు. అందువలన వీరికుటుంబమునకు ఈ యోగ పరిచయము అయినది.

వీరి అన్నగారు, వదిన గారు యోగములో చేరుదుమని భుజంగరావు గారిని అడుగగా, మీ తమ్ముడు గతములో అడిగి నాడు. అతను కూడా వస్తే ముగ్గురిని యోగములో చేరుస్తాను అని అనటమువల్ల ముగ్గురు కలిసి గురజాల వెళ్ళినారు. వీరు ముగ్గురిని ప్రాక్టీస్ కు కూర్చోపెట్టుటకు రెండుసార్లు ఆటంకము వచ్చినది. భుజంగరావుగారు వీరిని కూర్చోపెట్టేలోపల దేముడు గది లోని మాష్టరుగారి ఫొటో కనబడగానే అసంకల్పితముగా అప్రయత్నముగా రెండు చేతులు



పైకిలేచి నమస్కారము చేసినవి. ఆ ఫోటోలో కాషాయ రంగు గోచీ ధరించిన ఒక మహాత్ముని రూపము గోచరించినది. వారు ఆయనే మాష్టరుగారని అనుకొనినారు. ఆ రోజు సాయంత్రము వారు ముగ్గురిని ప్రాక్టీస్కు కూర్చోపెట్టిరి. భుజంగరావుగారు వీరి ఎదురుగా నుంచొని వీరి తల మీద చెయ్యిపెట్టి టచ్ ఇచ్చుటకు ప్రయత్నము చేయు చుండగా చెయ్యి పెట్టవద్దు అన్నట్లుగ వీరిచెయ్యి లేచి ఆ చేతికి అడ్డముగా నిలచినది. పై రెండు సందర్భములను ఉటంకించుచు, వీరు నాకు డైరెక్ట్ ఇనీసియేషన్ అయినది అన్నట్లుగా ఈ విషయమును చెబుతూ ఉండేవారు.

పైవిషయములో నేను గమనించిన ఒక సూక్ష్మవిషయము దాగిఉన్నది. వీరికి ఫోటో చూడగనే కాషాయ రంగు గోచీ ధరించిన స్వామివారి దర్శనమైనది. ఇదేవిషయమును, 1996 ఏప్రియల్ మాసములో వీరికి టెన్షన్ వచ్చి కొంత సేపు ఫిజికల్ కాన్షస్, కొంతసేపు హయ్యర్ లెవెల్ కాన్షస్ ఉన్న రోజులలో ఇదే విధమయిన విషయమును చెప్పిరి. కుంభకోణము మాష్టరుగారు కాషాయ రంగు గోచీ పెట్టుకొనేవారు, పిడుగురాళ్ళ పంతులుగారు కొన్నాళ్ళు పట్టు గోచీ పెట్టుకున్నారు. నేను కూడా పట్టు గోచీ పెట్టుకోవాలి తీసుకురండి అని అన్నారు. అన్నారుగదా అని తీసుకొని వస్తే దానిని గోచీగా పెట్టుకొనక నాకు అక్కరలేదు అని విసిరివేసినారు.

గురజాలలో పై విషయము జరిగినతరువాత వీరికి మనస్థిమితము లేకుండా పోయినది. అప్పుడు వీరిని మరల గురజాలలోనిభుజంగరావు గారి వద్దకు ట్రీట్మెంట్కు తీసుకొని వెళ్ళిరి. వీరికి మతి స్థిమితము లేకపోవుటకు గల కారణము అప్పుడు వారికి స్పురణకు వచ్చెను. వారికి ట్రీట్మెంట్ చేయుటకు మాత్రమే వారికి పర్మిషన్ ఉన్నది కానీ, యోగములో చేర్చుకొనుటకు పర్మిషన్ లేదు అని అవగాహనకు వచ్చినది. వెంటనే వారికి పిడుగురాళ్ళ వెళ్ళి పంతులుగారి వద్ద యోగములో చేరవలసినది అని సలహా ఇచ్చిరి వారిని తీసుకొని

పిడుగురాళ్ళ వచ్చి పిడుగురాళ్ళ పంతులుగారితో మాట్లాడి వీరిని యోగములో చేర్పించిరి.

యోగా స్కూలు వద్ద గుర్రపు బండి దిగి లోపలకు వెళ్ళగనే ఆజానుబాహుడు, స్ఫురద్రూపి, శాంతమూర్తి, ఐన పంతులుగారు కనపడిరి. ఆయన వీరికి మాష్టరుగారిలాగా అనిపించలేదు. తనకు గరజాలలో కనపడిన స్వామి కొరకు అంతటా వెతుకుచుండిరి. ఆంతలో భజంగరావుగారు వీరిని పంతులుగారికి పరిచయము చేసి ఇతను యోగములో చేరుట కొరకు వచ్చినాడు అనిచెప్పిరి. అప్పుడు పంతులుగారు ఇతను 6నెలల క్రితమే యోగములో చేరాడు గదా అని అన్నారుట.

ఈ పైవిషయమును మాగురువుగారు (జె.కె.యమ్) చెబుతూ అప్పుడు గురజాలలో మాష్టరుగారి ఫోటో చూడగనే నాకు ఆటో మాటిక్ గా నమస్కారము వచ్చినది గదా ఇప్పుడు అనగా ప్రస్థుత కాలములో పంచిపెట్టుచున్న ఫోటోలను చూడగనే అప్పటిలాగా నాకు నమస్కారము వచ్చినట్లుగా ఇప్పటి వాళ్ళకు రావటము లేదు ఎందుకని అని అడిగేవారు. అనగా ఫొటో లు అన్నీ ప్రాణ ఫ్లో ఇవ్వలేవు. ప్రాణ ఫ్లో వచ్చు ఫొటోలు వేరు అని అర్ధమగుచున్నది. (వివరణ ఇంకొకసారి)

ఆ ఫొటో ను చూడగనే వీరికి నమస్కారము రావటము, భుజంగరావుగారు టచ్ ఇవ్వబోతే వీరు చేయి అడ్డు పెట్టటము, ఆటోమాటిక్ నమస్కారమురావటమే యోగములో మాష్టరుగారు చేర్చుకొన్నట్లుగా పిడుగురాళ్ళ పంతులుగారు గుర్తించటము, ఇవ్వన్నింటిని బట్టి చూడగా వీరు కారణజన్ములు అని తెలియుచున్నది. ఇక్కడ మనము గమనించవలసిన విషయము ఒకటి ఉన్నది. మాష్టరుగారి పనిని (పిడుగురాళ్ళ యోగా స్కూల్ నిర్వహణ బాధ్యతను) వీరుకర్తవ్యముగా నిర్వహించుటను బట్టి తెలియుచున్నది.

మిగతా. . . . . . . మా రాబోవు సంచికలో



# పిడుగురాళ్ళ యోగా స్కూల్ - ప్లాటినమ్ జుబ్లీ ఫంక్షన్

**(యోగా స్కూల్ ప్రారంభించి 75 సం॥ పూర్తి అయిన సందర్భంగా)**

పిడుగురాళ్ళ యోగా స్కూల్ ఒంగోలు మాస్టరు(మాస్టర్ యం.యన్.) గారి చే 1939 మార్చ్ 21న (ఈక్వి నాక్స్ డే) రోజున ప్రారంభించుట జరిగినది. 2014 మార్చ్ 21 నాటికి 75 సం॥ పూర్తి అయినది.

ఈ సందర్భముగా ప్లాటినమ్ జుబ్లీ ఫంక్షన్ ను ఈక్వినాక్స్ డే రోజున, మరుసటి రోజున కాన్ఫరెన్స్‌ను కాల్ చేసి జరుపుకొనుట జరిగినది.ఈ క్రింది విధముగ సాధక మిత్రులందరకు అహ్వానము పంపుట జరిగినది.

"Request to attend conference on 21st and 22nd instant - Equinox day celebrations - Platinum jublee of 75 years of establishment - Piduguralla yoga school - M.V.Bharathi- Piduguralla."

మా రిక్వెస్ట్ ను మన్నించి దూర ప్రదేశములనుండి అధిక శ్రమకోర్చి ఈ ఫంక్షన్ కు హైదరాబాద్, ఒంగోలు, కాకినాడ, పొన్నూరు, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, సత్తెనపల్లి, కరీమ్‌నగర్, రామగుండం పట్టణములనుండి అనేక మంది సాధక మిత్రులు వచ్చి పాల్గొనిరి. నూతనముగ 12 మంది ఆ రోజు యోగములో చేరిరి.

మార్చ్ 21వ తారీఖు న 130 మంది యోగ సాధకులు యోగా ప్రాక్టీస్ నందు పాల్గొనిరి. ఈ కాన్ఫరెన్స్‌లో "మాస్టర్స్ ఎడ్జస్ట్‌మెంట్ కోర్స్" కొన్ని "టెంపరరీ ఎడ్జస్ట్‌మెంట్స్", 13-ప్లానెటరీ ఎడ్జస్ట్‌మెంట్ కోర్స్", "ప్రొగ్రామ్ ఆఫ 7 ఎడ్జస్ట్‌మెంట్స్", "డైనమో రెగ్యులేషన్స్" చేసుకొనుట జరిగినది. సాధనలో పాల్గొనిన సాధక మిత్రులు మంచి అనుభూతులను పొందినట్లుగ వారు చెప్పుకొనుట మాకు చాల ఆనందము కలిగినది. విరామ సమయములో కొందరు సాధకులు వారి అనుభూతులను వివరించుట, మిగిలిన సాధకులకు మార్గదర్శకముగ నున్నది.

ప్రతి సారి మాదిరిగనే ఆశ్రమములో వసతి సౌకర్యములు, భోజనాది ఏర్పాట్లు శ్రీమతి యం.వి. భారతిగారు మరి కొందరి సాధక మిత్రుల

సహకారముతో ఎవరికీ ఇబ్బంది లేకుండా చేసిరి.

అప్పటట్లో (1930-38 మధ్య కాలంలో) ఒంగోలుకు మాచర్ల నుండి, గురజాల నుండి పిడుగురాళ్ళ నుండి సాధకులు వెళ్ళెడి వారు. పలనాడు ప్రాంతమునుండి వెళ్ళిన సాధకులు కొంత మంది పచ్చడి కలిపిన అన్నం ముద్దలను నీటిలో ఉంచుకొని తీసుకు పోయెడివారు. వాటిని ఒంగోలు మాష్టరుగారి ఇంటి వద్ద బయట కూర్చొని తింటూ ఉండగా ఒంగోలు మాష్టరుగారు చూచి ఏమిటిది అని అడిగారట. అప్పుడు వాళ్ళు ఆ ఆహారం గురించి చెప్పి చూపించారుట. ఆ అన్నం ముద్దలు నీటిలో ఉంచుట వలన పాడు కావు. కానీ జిగట సాగుతూ ఉండెడివట. ఆ ఆహారము ఆవిధంగా నిల్వ ఉంచే విధానం, వాటి పరిస్థితి మాష్టరుగారు చూచి, వీరు ఎంత కష్టబడి వస్తున్నారో గమనించి, మనసు చలించి వీరి కొరకు పలనాడులో ఒక యోగ కేంద్రమును ఏర్పాటు చేయాలి అని తలంచిరి.

యోగా స్కూల్ ఎక్కడ పెట్టాలి? దానిని నిర్వాహకులుగా ఎవరినుంచాలి అని ఆలోచించి బసవడే (హోస్టర్ యం.బి.యస్.) దానికి తగిన వాడుగా నిర్ధారణకు వచ్చిరి. అప్పట్లో గురజాలలో, దాచేపల్లి లో యోగ సాధకులు ఎక్కువ మంది ఉండిరి. మాచర్ల, దాచేపల్లి, గురజాలలో ఎక్కడ యోగ కేంద్రము పెట్టాలో ఆలోచించి చివరకు పిడుగురాళ్ళను నిర్ణయించిరి. అప్పట్లో యం.బి.యస్ గారు బి.ఎ. పాసయి మాచర్లలో ఒక చిన్న జాబు చేయుచుండిరి. వారిని జాబు మానేసి పిడుగురాళ్ళ వచ్చి, యోగ కేంద్రము బాధ్యతను తీసుకొనమని నిర్ణయించిరి. అప్పుడు యం.బి.యస్ గారు మరి నా కుటుంబ పోషణ ఎట్లా అని అడిగిరి. దానికి ఒంగోలు మాష్టరుగారు ప్రపంచములోని కోట్లమందికి భోజనము పెట్టేవాడిని, నీకు భోజనము పెట్టలేనా! అని అన్నారుట. ఆ విధంగా పిడుగురాళ్ళలో యోగా సెంటరు ఏర్పాటయినది.

ఈ యోగా స్కూల్ ఏ విధముగ ఏర్పాటయినది ఏ విధముగ వృద్ధిలోనికి వచ్చినది మొదలగు విషయములు . . . . .

మా రాబోవు సంచికలో



# మిత్ర వాక్యములు

♦ మనము మనయోగమును తెల్లవారుఝామున 3 గం॥లనుండి చేసుకొన వచ్చును. ప్రతి దినము బ్రహ్మ ముహూర్తమున నిద్దుర లెమ్ము. ఆఆధ్యాత్మిక సాధనకు అతి ముఖ్య కాలము. మనస్సు ఏకాగ్రపరచుకొనుటకు మిక్కిలి అనువైన కాలము. ఆ కాలమున మనస్సు మిక్కిలి ఏకాంతముగను, శాంతముగను, నిర్మలముగను, అలసట తీరినదియై, ఐహిక సంస్కారములు లేనిదియై ఏమియును వ్రాయబడని తెల్ల కాగితము వలె నిష్కళంకముగ నుండును. అట్టి స్థితియందు మనస్సును మన ఇచ్ఛ వచ్చినట్లుగ సర్దుబాటు చేయవచ్చును. మంచి మార్గమునకు తేవచ్చును. ఈ ప్రత్యేక సమయమందు మన చుట్టూ ఉండు వాయువు సత్వ గుణ పూరితమై యుండును.

♦ భక్తి మార్గమునయుండు వారలు సగుణోపాసన చేయవలయును. ఒకానొక మూర్తి యందు ధ్యాసను నిలిపి చేయుట సగుణోపాసన అనబడును. అనంత శక్తి తత్వమును, సర్వ వ్యాపకత్వమును, సర్వ సృష్టి తత్వమును, గురించి తలచుట నిర్గుణోపాసన. ఒక మూర్తి చిత్రపటమును ఉంచి ఆరాధించుట సగుణోపాసన. మనము స్వరూప మాష్టరు మీద ధ్యాస ఉంచి నెం.1 చేయుట సగుణోపాసన క్రిందకే వచ్చును. మన నెం.1. వలన మనలోని ఉయ్ ధారగా మన స్థూలము వరకు వచ్చును. అది త్రిగుణాత్మకము. అందువలన మనము చేయు సాధన సగుణోపాసనయే.

♦ ప్రతి దినము ఈ క్రింద చెప్పబడు 12 సుశీలతల గురించి ధ్యానింపుము. 1. నమ్రత (నిగర్వము) 2. నిష్కాపత్యము( మనసు దాపరికము) 3. ధైర్యము 4. ఓర్పు 5. కరుణ 6. ఔదార్యము 7. నిర్వ్యాజత్యము 8.పవిత్ర ప్రేమ (భూత దయ) 9. దాతృత్వము 10. అపరాధ క్షమ 11. సమభావము 12.తృప్తి ఇవిగాక పవిత్రత, పట్టుదల, పరిశ్రమ, సాహసము, ఉత్సాహముల గురించి మననము చేయవలయును. ఈ సద్గుణములన్నియును నీయందున్నట్లే ఊహించుకొనుము.

♦ మానవుని జీవితాశయమగు ఆధ్యాత్మికతను నడుపు కొని పోయెడు

మార్గముయమిక్కిలి విషమమైనది. కష్టపరంపరలనెడు మెరక పల్లములు కలవై మిక్కిలి కరుకైన మార్గము, అంతరాయములనెడి కంటకములచే కప్పబడి యున్నది. మిక్కిలి ఏటవాలుగ ఉండి తలక్రిందుగ పడి పోవునట్లు చేయునదియై మిక్కిలి నిడివిగ నున్నది. ఈ కష్టపరంపరలనన్నింటినీ ఓర్చుకొని ఆటంకములనుండి తప్పించుకొని ఈ మార్గముననే గమ్యస్థానమును (ఆత్మ సాక్షాత్కారమును) చేరగల్గితిమేని అందువలన మనకు లభించు ప్రతిఫలము అమోఘమైనది. నీవు అమరత్వమును పొందుదువు. నిత్యనివాస సత్యలోక ప్రాప్తి తప్పక లభించును.అట్టి ఫల ప్రాప్తికై, పట్టుదల వీడక కష్టపరంపరల సరకు చేయక శాంతముగ సహించిన, కష్టించి ప్రయాణమును సాగించి ముందునకు పొమ్ము. జాగరూకుడవై యుండుము. ఈ మార్గమున కూడా విశ్రాంతి మందిరములు కలవు. నీ హృదయాంతరము నుండి వెలువడు కొద్దిపాటిధ్వనిని చక్కగా ఆలకింపుము. నీవు పవిత్ర హృదయుడవై నిష్కపటముగ ప్రయత్నించినచో నీలోనుండి వెలువడు స్వరమే నీకు మార్గ దర్శిగ నుండి సురక్షితముగ గమ్యస్థానమునకు నిన్ను చేర్చును.

మనయోగములో ముఖ్యముగ మనకు వాయిస్, విషన్స్, ఇన్ట్యూషన్, మొదటి నుండియే ఉండును. వీటిని మనము మన కొరకు వచ్చు మార్గ దర్శనములుగా తీసుకొనవలయును. వీటిని అర్ధము చేసుకొనుట మొదట్లో కొంచెము కష్టముగ ఉండును. వీటిని అన్వయించుకొనుట మొదట కొంచెము కష్టముగ ఉండును. ఫిజికల్ మాస్టరుగారి నుండి వాటి వివరణ తెలుసుకొనుట అవసరము.

♦ధ్యాన నిష్ట యందు "మూల బంధము" అవసరము. జపము చేసుకొనుటకై ఆసనమున కూర్చుండునప్పుడు గుద స్థానమును బిగియబట్టుము. ముడుచుకొని పోవునట్లు చేయుము. యోగాభ్యాసమునందిట్లు గుద స్థానమును బిగియపట్టుట ను మూల బంధమనబడును. మనసునేకాగ్రము చేయుటకీయభ్యాసము సహాయకారిగ ఉండును.

సేకరణ సవరణ

జె. నారాయణ మూర్తి



# పదార్ధము యదార్ధమా కాదా?

గతసంచిక తరువాయి . . . . . .

పంచ భూతాత్మక పదార్ధములలో గల కదలికకు కారణమయిన కదిలించే శక్తిని మనము యదార్ధము అనవచ్చునేమో చూడవలసి ఉన్నది. ఆకాశము లోని కదలికకు కారణము దానిలో దాగి ఉన్న ఫోర్స్, అది ఇండివిడ్యువల్ అయినను అవవచ్చును, సామూహికత్వపు ఫోర్స్ అయినను అయి ఉండ వచ్చును.

అగ్నిలో గల కదలికకు కారణము దానిలో దాగి ఉన్న ఆకాశ తత్వపు ఫోర్స్, మరియు అగ్ని తత్వములోని ఎనర్జీ ఫారమ్. మాస్టరుగారు చెప్పినట్లుగ ఫోర్స్-ఫారమ్ అయిన యైర్ తన  స్పెసిఫిక్ స్థానము నుండి ఎస్కేప్ అయి అది యైర్ ఎస్కేప్గా ఒక ఎనర్జీ ఫారమ్గా రూపాంతరము చెందినది. ఆ తరువాత ఫ్రిక్షన్ (రాపిడి) వల్ల ఏర్పడిన అగ్ని, ఆ ఫోర్స్కు ఒక ఆవరణ అయినందున అది వేరొకటిగా మనకు కనిపించు చున్నది. ఈ అగ్ని తత్వములోని తారతమ్యముల వలన ఏర్పడిన స్థితులు ఒక స్థాయి నుండి ఇంకొక స్థాయికి ప్రవహించుట వలన వాయుతత్వము ఏర్పడినది.

వాయుతత్వము మరింత చిక్కబడగా ఏర్పడినదియే జల తత్వము. ఇది వాయుతత్వమునకు గల ప్రవాహ ప్రసరణలను కుదించగా ఏర్పడినది. ఇది వాయు తత్వములాగా ఒరవడి లేక ఎత్తు నుండి పల్లమునకు ప్రసరించును. దీనికి నిలకడ కలిగించవలయునన్న ఒక పాత్ర ఆధారము కావలయును.

పృద్వీ తత్వము జల తత్వము ను ఇంకనూ చల్లబరచిన అందులోదాగి ఉన్న ఎక్కువ సాంద్రత గల పదార్ధము క్రమేపి బయటకు వచ్చును.

వీటన్నింటిని గమనించిన అన్నింటిలో గల మూల పదార్ధము ఒకటియే అదియే ఆగాధ తత్వము. అది స్వభావ జనితము. అనగా పంచ భూతములుఅనేవి స్వభావ వాహకములు. వీటిని విడదీసిన మూల స్వభావములు బయట పడును.

జీవ అనుసంధానము ద్వారా వీటిని విడదీయ వీలు పడును. అది ఏవిధముగ కుదురుతందో చూద్దాము.

పదార్ధమును సంఘటిత పరచి ఒకటిగా ఉంచునది జీవము. ఈ జీవము ఉన్నంత వరకు పదార్ధము, పదార్ధముతో తయారయిన అవయవములు అనే యంత్ర భాగములు కలిసి పని చేయుచున్నవి. ఈ జీవము ఎక్కడిది? ఈ జీవము ఏ విధముగ ఉత్పత్తి అయినది? పదార్ధమును సంఘటిత పరచు సామర్ధ్యము దానికి ఎక్కడినుండి వచ్చినది? ఆ విధమైన సామర్ధ్యము కలిగిన జీవము యదార్ధమా? ఇదియేనా పండితులు చెప్పు యదార్ధము? జీవము జ్ఞానము ఒకటేనా?

ఒక స్వభావమునకు కాన్షస్‌నెస్ ముఖ్యమైన కారణము అని మనము గతములో వేరే వ్యాసములో చెప్పుకొని ఉన్నాము. ఈ కాన్షస్‌నెస్ అనే కారణమునకు ఉప కారణములగా ఎలట్రిక్, మాగ్నెటిక్,లు ఉన్నవని కూడా మనము చెప్పుకున్నాము. అనగా ఎలట్రిక్, మాగ్నెటిక్‌లకు అంతరముగా కాన్షస్‌నెస్ ఉంటుంది. వత్తిడి రాపిడి వలన ఉత్పన్నమైన వేడిమి అనే ఫోర్స్, ఎలట్రిక్, మాగ్నెటిక్ అనే ఫోర్స్‌లు తమ చుట్టూ తాము తిరుగుతూ, ఒక మెలి పెట్టిన తాడు వలె పెనవేసుకొనుట వలన ఏర్పడిన దానిని గ్యాస్ వైర్ అంటారు. ఈ గ్యాస్ వైర్ - వేడిమి - చల్లదనము ల కలయిక వలన జీవము ఏర్పడినది. గ్యాస్ వైర్ ఒక ఫోర్స్. చల్లదనము ఒక ఫోర్స్. వేడి ఒక ఫోర్స్. గ్యాస్ వైర్ చల్లదనమును, వేడిమిని పెనవేసుకొనుటయే జీవము. గ్యాస్ వైర్ వేడిమి చల్లదనములను వదిలి వేయుటయే జీవము పోవుట. జీవము పోయినను, గ్యాస్ వైర్ లో మాగ్నెటిక్, ఎలట్రిక్ లు కాన్షస్‌నెస్ తో పెనవేత ఉంటుంది. ఇవికూడా తన మొదలు అయిన కాన్షస్‌నెస్ లోనికి గ్రహించబడినపుడు అక్కడ తన ఆది తనదైన స్వభావముతోనే మిగిలి ఉంటుంది.

జీవమునకు పదార్ధముతో పెనవేసుకొను తనము తనలోని ఎలట్రిక్,



మాగ్నెటిక్ ల వలన వచ్చినది. మనము బయటి పదార్ధమును తీసుకొనినప్పుడు ఎలట్రిక్ మాగ్నెటిక్ ల వలన రసాయనిక మార్పు కలుగును. ఈ మార్పు వలన వేడిమి ఉత్పత్తి అగును. వేడిమి ఉన్నదనగా అక్కడనే కొంత చల్లదనము కూడా ఉన్నదని అర్ధము. ఈ నాలుగిటి కలయిక ద్వారా జీవము ఉత్పత్తి యగును. ఇదియే అనుసంధాన కారణము. పదార్ధ కలయిక శాశ్వతము కాదు. యదార్ధము కాదు, పైన చెప్పిన పెనవేత పురి విప్పగనే జీవ తత్వము పోతుంది. పురి విప్పుట అనగా మూల కారణము తన తనమును తనలోనికి లాగుకొనుట వలన జరుగును. ఒక కలయిక వలన జీవము ఏర్పడినది కానీ, ఈ కలయిక శాశ్వతము కాదు.

ఒక ఇండివిడ్యువల్ లేక ఒక ముడి స్వభాము మొదటగా మహాశూన్య మనే ద్రవ్య రాశిని ఆవహించుట వలన, ఆ స్వభావమును శుభ్రపరచు కొను విధానములోనే మనము చూచు పదార్ధము ఏర్పడినది. ఈ విధానములో మహాశూన్యము రాపిడికి గురి అయినది. ఈ విధానములో అది చిక్కబడుట లో అందులోని స్వభావ మాలిన్యము మాలిన్య సాంద్రతగా చిక్కబడుచున్నది. ఆ విధముగ చిక్కబడునదియే తొలగుచున్నది.

ఒక బట్టకు గల మురికి పోవలయుననిన ముందుగా దానిని నీటిలో ముంచి కొంత శుభ్రపరచు పదార్ధమును కలిపి ఉతికి పిండి మరల మరల మంచినీటిలో ఉసిమి ఆ నీరు పోవునట్లుగ ఎండలో ఆరవేస్తాము. అప్పుడు అది మంచి బట్టగా తయారవుతుంది. అప్పటికినీ శుభ్రపడకపోయిన మరల అదే పని చేస్తాము. అదే విధముగ ఇండివిడ్యువల్ లోని ముడి స్వభావమును శుభ్ర పరచుటకు జీవము (నీరు) అనే దాని ఆధారముతో కష్టసుఖములు(శు భ్రపరచు పదార్ధములు) అనే వాటితో బాగా మర్ధన చేసి, మరల జీవము పోయేటట్లుగ చేసి, ఈ విధానమును అవసరమైనన్నిసార్లు అమలు చేసి చివరగా ఈ జీవమును తొలగించుట చేయబడును. అనగా జీవము యదార్ధము కాదు. మార్పుకు లోను కాని పదార్ధమే యదార్ధము. అసలు స్వభావము

కేంద్రము ఉండి దాని ఉప స్వభావములు బాహ్యమున ఉండి శుభ్రపరచు విధానమునకు లోనగుచున్నవి. లోపలి మలినములను క్రమేపి బాహ్యమునకు తెచ్చుచూ తనని తాను శుభ్రపరచుకొనుచున్నది. అనగా చివరగా లోపల ఉండు పదార్ధము (ద్రవ్యరాశి), దానితో ఉండు స్వభావము శాశ్వతమైవి. స్వభావము స్వచ్ఛత పొంది ఆ ద్రవ్యరాశిని (తన మొదటి స్థితిని) అంటిపెట్టుకొని ఉండును. ఇక్కడ ద్రవ్యరాశి స్వభావమును వీడదు, స్వభావము ద్రవ్యరాశిని వీడదు. ఇక్కడ యదార్ధము స్వభావము. పదార్ధము సత్యము. సత్యపదార్ధము నిర్మల స్వభావమును కలిగి ఉండుటయే నిత్యత్వము. పదార్ధమును వీడుట, యదార్ధమును పట్టుకొనుట అను పదములు మోసపూరితములు. నిజమును గ్రహించుట అవసరము.

మనము చూచు పదార్ధము అతి సాంద్రతరమైనది. దానిని వదిలి పెట్టుట నిజము అన్నట్లుగా ఉండును. కానీ ఇక్కడ జరుగుచున్నది వేరు. మనము చూచు పదార్ధములోనే కడగట్టుగా మన ఆది స్వభావముతో ఉండు ద్రవ్యరాశి కూడా మిళితమై ఉన్నది. దానిని మన ఆది కేంద్రస్థానము తనలోనికి ఆస్వాదించును. ఈ ఆస్వాదించుటలోనే అసలు రహస్యము దాగి ఉన్నది. దీనిని అర్ధము చేసుకొనుట సామాన్యముగా జరుగదు. సూక్ష్మ దృష్టితోటి అవగాహన చేసుకొనిన మాత్రమే ఇది అర్ధమగును.

మనము చూచు పదార్ధము యదార్ధమే. అది ఏన్నోసార్లు ఏన్నో విధములుగా కుదించుకొనుట వలన అది ఆవిధముగ ఏర్పడినది. నిజమునకు మనము దానిని చిలికి అందులోని అతి ముఖ్యమైన విషయమును గ్రహించుచున్నాము.

ఈ మాంగీ విశ్వములో ఉన్న పదార్ధములో మనకు కావలసినది మనము గ్రహించగా మిగిలినది ఇంకొక ఇండివిడ్యువల్ కు అవసరమైనది అయి ఉండవచ్చును. ఈవిషయమును గ్రహించిననే పదార్ధము యదార్ధము అవునా కాదా నిర్ణ యించ లేము.



# M.T.A. Letters
# Volum III
# Letter NO. 16

**9-10** AM. కుంభకోణము **18-6-1910**

**1/121/1:** మొదటి 10 రోజుల కొరకు మీరు సకాలములో సమయపాలనతో నడచుకొనుటకు, అనుసరించుటకు నేను ఇచ్చు ఉపదేశాత్మక ఆదేశాలు.

**2/121/1: 1.** మీరు **(CVV గారిని)** మీ మీడియములు ఉదయం **6-00** గం.లకు మేల్కొని దంతధావన చేసుకొని, స్నానమాచరించి మీ ఆసనము వద్దకు వచ్చి ఆసీనులై మీకు నేను ఇచ్చిన ఉపదేశాత్మక ఆదేశములతో ధ్యానమును మొదలుపెట్టవలసినది. అవి మీ అంతర్ దృష్టితో, అంతర్ జ్ఞానము ద్వారా పని చేయు నిర్మాణ సూత్రములను ఆవిధమైన ధ్యాన స్థితిలో ఉదయం **8-30**గం.ల వరకు ఆ నిర్మాణసూత్రములను తదేక దృష్టితో ప్రాసెస్ చేయుచూ గ్రహించవలసినది.

**3/121/3:** ఉపదేశాత్మక ఆదేశములను ఈ క్రింద ఇచ్చుచున్నాను.

**1/122/4:** ఆచార్యులు చెప్పిన భావ అభివ్యక్త ప్రసిద్ధ సూత్రములను సంతృప్తికరముగా ధ్యానించి, చేయుటను అనుష్టానము అని పిలుస్తాము. అదే అనుష్టానము ఇక్కడ **(Apply)** అవుతుంది. (ప్రయుక్తముగా అనువర్తితము అవుతుంది). (అనగా అందరు మీడియమ్స్, మీరు అప్పటి ఆచార్యులకు, గురువులకు పూజ్యభావముతో, వారు తృప్తిపడునట్లుగా ప్రణామము చేయవలయును. మీ యొక్క ఏకచింతన, అవధానము, తధేక ధ్యానం **(Concentretion)**ల స్వభావము, మీ శ్రద్ధ, వేళతప్పని సమయపాలన, క్రమత్వ హాజరు మీ గురువును తృప్తి పరిచేదిగా ఉండి మీ ఆత్మ తృప్తి చెందాలి. మీ

అనుష్టాన ఉద్దేశ్యము ద్వారా, నూతనముగా బహిర్గతమైన, సరిదిద్దబడిన నిర్మాణ సూత్రములను ధ్యానించుట వలన అవి వ్యర్థములుగాక, వాటి ప్రభావము క్రమవృద్ధి అగుటవలన, విధేయతతో చెప్పినది చెప్పినట్లు చేయు సాధకుని జ్ఞానము తనని తాను గుర్తించులాగున పెంపొందును. కాస్మిక్ ప్రాణ, అహంకారాత్మ అధిక విషయాసక్తత ఆధారముగా మనస్సును ప్రకోపింపచేసి, తృప్తికరమైన నిరూపణల కొరకు భగవంతుని ఆరాధించునట్లు ఈ నూతన నిర్మాణ సూత్రములను సాధన చేయుట వలన తర్వాతి కాలములో పొందు లాభముల కొరకు, శరీరమును స్పృహ లేకుండా ఉంచి, మీ గురువుతో అనుసంధాన మగునట్లు, ఆ అనుసంధానము ఎల్లప్పుడు ఉండునట్లు, మనసు వెర్రితలలు వేయకుండా, నూతన నిర్మాణ సూత్రములు శ్వాసను తీసుకొను ఈ శరీరభాగమునకు, అంతర్ జ్ఞానము కలుగుట, దాని ద్వారా సాధకుని అంతర్ నిర్మాణము అభివృద్ధి జరుగుట, మనస్సు సాంస్కృతిక వికాసమును పొందుట అనేది ప్రతి క్షణం జరిగి ఆనందకర రీతిగా (విధానముతో) ఆ నిర్మాణ సూత్రములు దేనికొరకు నిర్దేశింపబడినవో అట్లు భావి సూచకములుగా ఉండును. ఈ బ్రీదింగ్ ప్రిన్సిపుల్స్ సిస్టమ్‌లోని అంతరాంతరముల నుండి వచ్చుచున్నవి. ఇవి ఇనుము వంటి అభేద్య ముడతలు ముడతలుగా మెలి తిరిగిన మూసల మధ్య నుండి రప్పింపబడినవి. ఆ మెలి తిరిగిన ముడుతల మధ్య ఆవరణ **(Room)** ఎలాంటిదంటే ప్రస్తుత రూప ఆధారము **(Pillar)**నకు మధ్య భాగముగానున్నది. (మెలి తిరిగిన మూసలు కాస్మాస్‌లోని జీవములోని **MPN**నుండి ఫిజికల్ వరకు గల electric, magnetic & heat ఫోర్స్‌ల మెలికలు తిరిగిన ప్రవాహములు. ఇవి అన్నియు ప్రస్తుత శరీరమునకు ఆధారములే).

ఆ ఆవరణ **(Room)** ప్రస్తుత రూపమునకు ఆధార ఆవరణ మధ్య భాగమున ఉన్నది. అది నూతనముగా ఏర్పడనున్న సత్య నిత్య అమృత రూపమునకు ఉండబోవు ఆధారము **(post pillar)**. అది ప్రతి ఇండివిడ్యువల్‌కు ప్రత్యేకమైనది.



(న్యూడైరెక్ట్ లైన్ ప్రస్తుత పిల్లర్ అయిన సుషుమ్నను తొలచి (బోర్ చేసి) సూక్ష్మ సుషుమ్నను ఏర్పరచి తన ద్వారా నూతన నిర్మాణ కార్యక్రమములను సిస్టమ్‌లో అమలు జరుపును. ఈ కార్యక్రమములో అది (సూక్ష్మ సుషుమ్న) పాడుకాకుండా, ప్రస్తుత సుషుమ్నను పాడు చేయకుండా తన పనిని తాను చేసుకొనును). తన కొరకు తనలో గల ప్రత్యేకముగా నిర్దేశింపబడిన సూత్రముల ఫలితములను పొందిన మీదట ఆ రూమ్ (అంతరాంతరమునగల ఆవరణ) నందు ఉంచబడినవి. జరుగబోవు క్రియా విధానమునకు ఆ రూమ్ **(Pillar)** ఆధారము అయి ఉన్నది. అది మెరుపులు వచ్చునట్లు చేయును. ఆ మెరుపులు అనేక రకములుగా ఉండును. వాటివల్ల స్థూల అంతరమునగల అన్ని లెవెల్స్‌లోనికి చటుక్కున వెళ్లుట, తిరిగి వచ్చుట వీలైనందున అతి సున్నిత ఫలితములను పొందవీలగును.

**1/124/5:** నూతన నిర్మాణ సూత్రముల లక్ష్యముపై కేంద్రికరించి పొందవలసిన లిమిట్‌కు అనుగుణముగానున్న దానిని పొందిన వానిని తరుణదశకు చేరిన వానిగా అనవచ్చును. **(Puberty)** యుక్తవయస్సు- రజస్వల కావటం- అనగా నూతన రూప నిర్మాణమునకు అవసరమైన బీజమును ప్రవేశపెట్టుటకు అనువయిన దశకు చేరిన స్థితి). నూతన బీజస్థాపనకు అనువైన తరుణదశ గలవాడు అని అర్థము.

సాధకుడు నూతన నిర్మాణ సూత్రములను ధ్యానించుటవలన సమకూరిన జ్ఞానము, వాటి క్రియావిధానము, సమయపాలన వలనవచ్చు మార్పు అతనిని - ఎవరికీ అంతుబట్టని స్థితిలో అనంత లోకములలో తెలియని క్రియాశీల వ్యక్తిగానున్న **one** (వన్)ను సందర్శించునట్లు చేయునని రూఢిగా చెప్పవచ్చును. ఆ 'వన్' అనేవాడు సృష్టికర్త **(Creator 'one')**, ఈ ప్రపంచమును పంపినవాడు **(dispatcher)**, ప్రాపంచిక విషయములలో అన్ని జీవులను తన స్వాధీనమున ఉంచుకొని ఆదేశించువాడు **(Commander one)**, ఈ సృష్టికి వికాసమును,

పరిణామమును, అభివృద్ధిని ఇచ్చుచూ డెవలపింగ్ వన్‌గను, పరిణామమును పొందుచూ డెవలప్‌మెంట్ వన్‌గాను, అన్ని జీవులలో అంతరముగ నుండి ఇంటర్నల్ వన్‌గాను, అందరిలో ప్రేరణగ నుండి "ఇండ్యూసింగ్ వన్" గాను, సాధనకు ప్రేరణ ఫలితమును ఇస్తూ "రిజల్టింగ్‌వన్" గాను, ఒకవిధమైన అంతర్ జ్ఞానము ప్రతిఫలాపేక్ష లేకుండా ఔధార్యముతో పెద్దమనసుతో ఇస్తూ 'జనరాసిటీ వన్'గను, పడిన శ్రమకు ఔదార్యము, కరుణను చూపే 'సింపథీ వన్' గను, నిశ్చింత- అనాశక్తి ఉండుటకు 'ఏపథీ వన్', ఆకలి- ఆశ కలుగుజేయు 'ఏపటైట్ వన్', దాహము తీర్చుటకు వాటర్ వన్, దృగ్గోచర విషయములుగా 'ఆబ్జెక్ట్ వన్', ఫలితమును పొందుటకు, ప్రేరణను- కరుణతో- అనుతాపముతో అనుకంపనను ప్రేరేపించు శబ్ద, పద సంపాదక ప్రక్రియను కలిగించు 'వర్డ్ వన్', నాడి పాత్ర ఆధారమును పొందుటకు 'వెసెల్ వన్', పాత్రను నడిపించుటకు 'ప్రాణమ్ వన్', ఫలితములను పొందుటకు **effect one**, తృప్తిని పొందుటకు **satisfaction one**, పొందుటకు డ్రింకర్ వన్ గను, అంతర్ జ్ఞానమును పొందుచూ 'కర్మవన్' గను, ఆర్తి తీర్చుకొనుటకు డ్రింకింగ్ వన్, స్వరమును బయటకు వినిపించుటకు టోన్‌వన్, అదేవిధముగా పర్మిటింగ్ వన్, జ్ఞానం వన్, గివింగ్‌వన్ **(giving 'one')** (ఇచ్చిపుచ్చుకొనుట), ఫలం వన్, పూజా వన్, దేనినైనను పొందుట కొరకు **'attain one'**, అంతరముగ జరుగు క్రియా విధానమునకు **'internal one', Permitting one, strain one** (బాధను తెలుపునది),

**127 :** వీటన్నింటి ద్వారా నీ బాధ్యతను నీవు నెరవేర్చవలయును. పైన చెప్పిన ప్రతి విషయము **'one'** కలుగజేసుకొనుతనము ద్వారానే చేయగలము. పైన చెప్పిన అన్ని విషయములు 'వన్' యొక్క అనేక రకముల ప్రమేయములే. అందువలన మీరు మీ కర్తవ్యములను, విధి నిర్వహణను భగవంతణ్ణి తలచుకొనుచు, ధన్యవాదములు తెలుపుకొనుచూ ధ్యానము చేయుటకు కూర్చొని నేను ఇచ్చిన సూచనలను అనుసరించుచూ భగవంతునిద్వారా శక్తి సామర్థ్యములు



పొందుతూ ప్రపంచము ఏమిటి, ప్రపంచములో నివసించువారు ఎవరు, ఇందంతా ఎందుకు నేను ఈ భూమిమీదకు ఎందు నిమిత్తం వచ్చాను, ఈ ప్రపంచములో ఏమి జరుగుతున్నది, ఎలాంటి ప్రయోజనమును నీవు పొందవలసి ఉన్నది, అలాంటి ప్రశ్నలకు సమాధానము కొరకు ప్రయత్నించవలసినది. అప్పుడు నీవు ఈ సమస్యలను అర్థము చేసుకొని వాటి పరిష్కారములను తెలుసుకొని నిన్ను నీవు నిరూపించుకోనగలవు. ఈ ప్రపంచ విషయములు ఎంచుకొని కోరబడినవని, కావలసినంతవరకు ప్రయోజనకరమైన దృష్టాంతములకు నీ యొక్క తధేక ధ్యాన అవధానములననుసరించి నిన్ను నీవు తెలుసుకొనేలా సంస్కరించును. దీనివలన నీ మనస్సు సంస్కరించబడును, దానిద్వారా నీ కదలికలు ఉండును. ఆ స్థితి నుండి నీ గ్రాహ్యస్థితిని ఉపయోగించి నీ నాడుల ద్వారా పనిచేయువారి **(old outer cosmic principle))** నిర్మాణ సూత్రము క్రియా విధానమును ఆపిన తత్ క్షణమున అకస్మాత్తుగా వచ్చు కదలికల ద్వారా నూతన సంస్కారములను వేరువేరు ఆలోచనలు, వేరువేరు దృశ్యములుగా చూపబడి వాటిద్వారా అవలీలగా క్రమపద్ధతిలో ఈ యోగ విధానము తెలుసుకొనవీలగును.

అనగా ప్రాపంచిక విషయములు, స్వార్థచింతనలు, స్వార్థప్రయోజనముల కొరకు చేయు అనేక సాఫల్యకర సాధనా విషయములు ఆపినచోట అవి ఆగిపోయిన తరువాత అకస్మాత్తుగా కదలికలు వచ్చు సమయములో నీవు సుదీర్ఘ హృదయాంతర్గత నిర్మాణ సూత్ర విషయ పరిశీలన, గురువు యెడల భక్తి భావన, ఫలితము నివ్వగలదు. నీవు నీ దైవీయ తత్వమును ఈవిధముగా అనుసరించిన అంతిమ కారణ ప్రవాహధార (నీలో నుండి లలాజలము వచ్చినట్లుగా) దాని స్థానమునుండి బయటకు అనగా అరూప, రూప లెవెల్స్‌కు వచ్చును. మీ సొసైటీలో ఒక మీడియం ఈ అత్యున్నత సూక్ష్మ భావములను సాధన చేయుచున్నాడు. ఆయన **('Ordinary one')**ను అర్థము చేసుకొని **('Tipid one')**ను ఈ రెండింటికీ గల భేదమును అవగాహన చేసుకొనగలడు.

ఆయనను మన్నించుటకు (సన్మానించుటకు- సమర్థించుటకు) నాకు ఆనందముగా నున్నది. (ఆవిధముగ ఆయన అనుభవమును పొందుట అతని గొప్పతనముకాదు. అది నూతన నిర్మాణ సూత్రముల గొప్పదనము).

**('Tipid one':**

**Tip**= శిఖరాగ్రము, మొనదేలిన కొన.

**id= The part of the psyche residing in the unconsious,** సాధారణ ఎరుక, మనస్సు లేక ప్రాణము యొక్క అంతర్భాగమున ఉన్నటువంటిది, **That is the source of instinctive impulses that seek satisfaction** తృప్తిని వెదికే స్వభావ వరవడి మూలము **'Tipid one'**. సాధారణ ప్రపంచ సంబంధ 'వన్' కంటే భిన్నమైనది. ప్రాణధార అంతర్భాగమున ఉన్నది, తృప్తిని వెదికే స్వభావ వరవడి మూలము.

(అనగా ఈ నూతన నిర్మాణ సూత్రములు ఒక స్థాయిలో సాధారణ ఎరుకను ప్రక్కనబెట్టి దాని అంతరముగాగల ప్రత్యేక స్వకీయ ఎరుకను గుర్తించునట్లు చేయగలదని, ఆ అనుభవము ఒక సాధకునికి వచ్చినదని అందు నిమిత్తం ఆయన సన్మానించతగ్గ వ్యక్తి అని **M.T.A**గారు చెప్పుచున్నారు).

**1/129/6:** ఏది ఏమయినప్పటికీ నా అనుమతి ద్వారా , అతని ఇచ్ఛ ద్వారా పొందిన అవగాహన వలన ప్రత్యేకమైన, దివ్యమైన నిర్మాణ సూత్రముల పనితనమును, తద్వారా సుదూరముననున్న దానిని గ్రహించుట జరిగినది.

**2/129/7:** ఈ ఫలితములు నేరుగా పొందబడినవి.

**3/129/8:** మరియొకసారి తృప్తి చెందితిని.

ఫ్యూపిల్ SS M

for master

**4/129/9:** ఈ భావములు శుద్ధమైనవి, తప్పులేనివి, సరియైనవి,



ఉచిత (తగిన) మైనవి. వీటి ఉద్దేశ్యము, సంకల్ప ప్రకారము మైన్ హుక్‌కు అనుసంధానము చేయబడినవి. వేగవంతమైన ఈ నూతన నిర్మాణ సూత్రములు **finder one** ఆ తరువాత **finder one** నుండి **remoting one** (సరాసరి పని చేయు **one**), **under standing one** (అవగాహన చేసుకునే **one**) నుండి knowledge one (జ్ఞానమును పొందిన one)గా అవగాహన చేసుకొనవచ్చును.

ఫ్యూపిల్ SS M

for master

**1/130/10:** ఇవి నా వ్యక్తిగతముగా చెప్పుచున్న మాటలు. ఈ విషయము దీనిలోనివి కావు. మీడియమ్‌లకు నిర్మాణ సూత్రముల గురించి తెలియచెప్పుటకు మాత్రమే. ఒక సంవత్సర కాలములో పుట్టి పెరిగి అత్యల్ప ఫలితములను ఇచ్చి నశించే అరటి చెట్లు మాదిరి సుకుమారమైన జీవితములుగల వారు అతిసున్నితం, సులభ సాధ్యమైన నిర్మాణ సూత్రములను తెలియజేయు మీ అధ్యాపకుడిని కలిసి, పూర్ణజ్ఞానముతో, నీ ఆలోచనాశక్తి, నీ సంస్కృతి, వివేకము, ఇంద్రియ గ్రాహ్యత్వమును కేంద్రీకరించి నీ అంతట నీవు నూతన నిర్మాణ సూత్రముల ఫలితములను నా నుండి పొందవలసినది. (అవసరమైన సందర్భములలో మీ ఉపయోగార్థము ఈ వ్రాతపని వానిని నా బదులుగా ఉంచెదను).

నేను తృప్తి చెందాను. తరువాతి విషయములు గంట మ్రోగునప్పుడు ఇవ్వబడును.

ఫ్యూపిల్ SS **M**

**for master**

# Symbols - Explanation

. . . . గతసంచిక ( 2013-6) తరువాయి

## circle - సర్కిల్

గతములో మనము పాయింట్ గురించి చెప్పుకొనుచూ

**Point is a circle with zero radius.**

రేడియస్ 'సున్న' గా ఉన్న సర్కిల్‌ను 'పాయింట్' అంటారు. మనము సర్కిల్‌ను ఎంత చిన్నదిగా వ్రాసినా దానికి కొంత పరిమాణము ఉంటుంది. రెండు డైమెన్షనల్ ఆవరణలో అతిసూక్ష్మమైనది 'పాయింట్' అదే విధముగా రేడియస్ లేని గోళమును కూడా పాయింట్ అనవచ్చును. సున్న కంటే ఎంత ఎక్కువ రేడియస్ ఉన్ననూ దానిని మనము సర్కిల్ అంటాము. ఇది రెండు డైమెన్షన్‌లు కలిగిన చిత్రము. ఒక ఆవరణను సంపూర్ణముగ మూసి ఉంచగల హద్దులను మనము సర్కిల్ అంటాము.

ఒక నిశ్చల తటాకములో వచ్చు ప్రకంపనమునకు ఆది స్థితిని 'బిందువు' అనవచ్చును. అదియే ఆ ప్రకంపనమునకు మొదలు (Begin). కాని ఆప్రకంపనము మొదలునుండి కంపనము వ్యాపింపగనే ముందుకు సాగగనే (Prolong) దాని కేంద్రబిందువు మరల ప్రకంపన రహితమగును. మరియొక ఒత్తిడితోనే మరల అక్కడ చలనము కలుగును. వత్తిడి వలన కదలిక, కదలిక వలన కొలనులోని స్థిర అణువులు చలనమును పొందుట జరుగును. ఈ చలనము వలన కొలనులో ఏర్పడు ఆకారమునే సర్కిల్ అంటాము. చలనశక్తిని కొలనులోని ఏ అణువు సొంతము చేసుకొనలేదు. చలనశక్తి, ఒత్తిడిని ఇచ్చుదానిదేకాని ఒత్తిడిని పొందు దానిది కాదు. ఈ విధముగ వత్తిడి పొందు ఆవరణ ప్రొలాంగ్ అగుచున్ననూ, ప్రొలాంగ్ అగు ప్రతి క్షణము అది కొంత ఆవరణకు సర్కిల్ గ ఉండును. ఆ క్షణములో ఆ హద్దుల లో ఉండు ప్రతి నీటి అణువు ఆ మొదటి వత్తిడికి సంబంధించినది అయి ఉండును.



ఈ ఆలోచనలో మనము గమనించిన వత్తిడి తటాకమునదికాదు అని తెలియును. ఇక్కడ రెండు రకముల అవస్థలు కలవు. వత్తిడి పొందునది. వత్తిడి ఇచ్చెడిది. వత్తిడి పొందు ఆవరణవేరు. ఇచ్చు ఆవరణ వేరు.

ఈ విధముగ వత్తిడి పొందిన అణువులు తన తరువాత గల అణువులకు ఆ వత్తిడిని అందించును. ఈ విధముగ వత్తిడిని ఒక క్రమ పద్ధతిలో కొనసాగించిన ఆ కొలను లోని ప్రతి అణువు ఆ వత్తిడికి గురి అగుచూ ఆ సర్కిల్స్‌ను లేక ఆ అలలను పొందుచూ ఉంటుంది. ఈ విధముగ ఒకే కేంద్రము నుండి పొందు అలల పరంపరను ఏక కేంద్ర సర్క్యులర్ ఆవరణలు అంటాము. వీటిని కాన్సెంట్రిక్ సర్కిల్స్ అంటారు.



కాన్సెంట్రిక్ ఎక్సెంట్రిక్

ఒక సర్కిల్ లో ఇంకొక సర్కిల్ ఉండి ఆ రెంటికి ఒకే కేంద్రము ఉండుటను కాన్సెంట్రిక్ సర్కిల్స్ అంటారు. ఈ కాన్సెంట్రిక్ సర్కిల్ దేనిని రిప్రజెంట్ చేస్తుంది. లార్డ్ ఆవరణలో ఒక ఇండివిడ్యువల్ సోర్స్ కు ఒకే కేంద్రము వద్ద కంటిన్యువస్‌గా వత్తిడి వచ్చుట వలన అక్కడ ఏక కేంద్ర వలయములను కేంద్రము చుట్టూ బోర్డర్స్‌గా చేయును. ఈ కేంద్రముగుండా వర్టికల్‌గా పిట్యూటరీ ద్వారా అనేక లెవల్స్‌ను ఏర్పాటు చేయును. ఆ విధముగా తలములు మారినను అన్నితలములలో గల ఆ అస్థిత్వములు సూక్షాతి సూక్ష్మముగ అదే కేంద్రమునందు అంతర్భూతముగ ఉండును. ఏమాత్రము పైన అనగా తన ఆది స్థితి యైన రిఫరెన్స్ పాయింట్ నందు వత్తిడి వచ్చినను ఆ వత్తిడి దాని క్రింది లెవెల్స్ లోని ఆవరణలకు అంది తదనుగుణముగ ఆ ఆవరణ ప్రవర్తించును. అనగా ఒక భావము పైలెవెల్స్‌లో వచ్చిన ఆ భావము క్రింది లెవెల్స్‌లో పనిచేయును. దీనినే కాన్సెంట్రిక్ వర్కింగ్ అంటారు.

ఒక ఇండివిడ్యువల్ ఫోర్స్ పైన చెప్పిన కాన్సెంట్రిక్ లెవెల్స్ నుండి ఎస్కేప్ గా విశ్వావరణలోనికి వచ్చిన అక్కడ దాని మీద విశ్వావరణలోని విశ్వ ఆవరణ కేంద్రము నుండి వచ్చు వత్తిడిలు పని చేయును. అందువలన అది (ఇండివిడ్యువల్ ఆవరణ నుండి వచ్చిన ఆవరణ) విశ్వ కేంద్రము చేత విశ్వావరణలో ఏదో ఒక స్థానములో లేషన్ (ఫిక్స్) చేయబడును. అనగా అక్కడ అది ఒక కక్ష్యలో తిరుగునట్లు చేయబడును. అందువలన ఆ ఆవరణ మీద రెండు రకములు ఫోర్స్‌లు ఉండును. 1. ఆ ఆవరణను కక్ష్యలో ఉంచిన ఫోర్స్ - ఇది ఆవరణ మొత్తమును త్రిప్పును. 2. ఆ ఆవరణలోని కేంద్రము తన ఆది నుండి వత్తిడి వలన తను పొందిన ఫోర్స్. ఇది ఆవరణలోని ప్రతి అణువును తన అధీనములో కదుపును. ఆ విధముగ రెండు ఫోర్స్‌లు ఆవరణలోని ప్రతి అణువు పైన ఉండును. ఈ విధమైన రెండు ఫోర్స్‌లు ఒకే అణువు పై ఉండి ఉండుటను ఎక్సెంట్రిక్ వర్కింగ్ అంటారు. అనగా ఒక ఆవరణ తన చుట్టూ తాను తిరుగుచునే ఆ ఆవరణ మొత్తము ఇంకొక దాని చుట్టూ తిరుగుటను ఎక్సెంట్రిక్ వర్క్ అంటారు. భూమి తన చుట్టూ తాను తిరుగుచునే సూర్యుని చుట్టూ తిరుగుటను ఎక్సెంట్రిక్ వర్కింగ్ అంటారు.

ఎక్సెంట్రిక్ వర్కింగ్ కు ఇంకొక ఉదాహరణ. ఒక పెద్ద పళ్ళ చక్రము దానికి అంతరముగ పళ్ళు. ఆ పళ్ళ చక్రము లోపల మరియొక పళ్ళ చక్రము. దీనికి బాహ్యమున అంతరమున పళ్ళు ఉన్నవి. మొదటి పళ్ళ చక్రము తన చుట్టూ తాను తిరుగు తుంది. దానిలో రెండవ పళ్ళ చక్రమునకు గల బాహ్యపు పళ్ళు ఉండుట వలన అది మొదటి దాని అంచున తిరుగుచున్నది. దాని లోపలి భాగమున మరియొక పళ్ళ చక్రము దానిమాదిరిగనే రెండువైపులా పళ్ళు కలిగి తిరుగుచున్నది. దీనివలన మొదటి దాని భ్రమణములో రెండవది రెండవ దాని భ్రమణములో మూడవది, ఈ విధముగ చాల పళ్ళ చక్రములు ఒక దానిలో ఒకటి తిరుగుచున్నవి. ఈ కదలికను ఎక్సెంట్రిక్ అంటారు. మొదటి పళ్ళ చక్రము నే కాల చక్రము అంటారు. ఈ కాల చక్రములో



కల్పములు అనే క్రమము తిరుగుచున్నది. దానిలో మన్వంతరములు అనే చక్రము, మన్వంతరము అనే చక్రములో మహాయుగముల చక్రము అందులో యుగములు అనే చక్రము, యుగములు అనే చక్రములో సంత్సరములు అనే చక్రము, సంత్సరము అనే చక్రములో ఋతువులు అనే చక్రము, ఋతువులలో నెలలు, నెలలో అమావాస్య, పౌర్ణమి అనే చక్రములు వీటిలో తిధులు (రోజులు), తిధులలో గంటలు, గంటలలో నిముషములు, నిముషములలో సెకనులు, సెకనులలో లిప్తలు ఈ విధముగ కాల చక్రములో తిరుగు అనేక పళ్ళ చక్రములు అనేక కేంద్రములతో అనేక విధములుగ అనేక ఎక్సెంట్రిక్‌లుగ తిరుగుచున్నవి.

ఈ కాలము అనే ఎక్సెంట్రిక్ రొటేషన్ లో పరిపాలకులు అనే ఫోర్స్‌లు(దేవతా గణములు), వారి అధీనములో ఇండివిడ్యువల్ ఫోర్స్‌ల అత్యల్ప అస్థిత్వ స్థితులు, వేటికవిగా, ఒకదానికొకటి ఆధారముగా, అన్నింటి సమన్వయ వ్యవహార సామూహిక కార్యక్రమముగ ఈ విశ్వావరణ ఒక నిర్ణీత లక్ష్య సిద్ధికి ఎవరి పని వారు చేయుచూ, చేయించుచూ, ఎక్కడా ఎలాంటి అసంగతము, విరుద్ధము లేకుండా ఈ కార్యక్రమములు జరుగుచున్నవి. విశ్వకేంద్రము ప్రతి దానికి ఒక ప్రత్యేకమైన కక్ష్యను ఏర్పరచగలుగుటయే దీనికి కారణము.

దేనికీ స్వతంత్రత లేక ప్రతిదీ ఇంకొక దానిపై ఆధారపడుట వలననే ఈ విధానము ఇంత క్రమ పద్ధతిలో కొనసాగుచున్నది.

ఇందులో ఏ ఇండివిడ్యువల్ ఆవరణకు అయినను స్వతంత్రత వచ్చి ఇదే ఆవరణలో తిరుగుట అనేది పైన చెప్పిన కారణముల వలననే నిషేధము. అందువలన స్వతంత్రత వచ్చిన ఆవరణ ఇక్కడ తన అస్థిత్వమును కలిగి ఉండుట వలన ఇతర ఆవరణలకు ఇబ్బంది కలుగును. అందువలన ఆ స్వతంత్రత ఈ ఆవరణలో కలుగుటకు వీలు లేదు. అందువలన అది ఖచ్ఛితముగ భూతలమున అనగా విశ్వావరణలో జరుగదు.

మిగతా . . . . . మా రాబోవు సంచికలో

# పరిప్రశ్న

. . . . గతసంచిక తరువాయి

గుణములు అంటే ఏమిటి? వాటిని ఆచరణలో గుర్తించేదెలా?

గుణ దోష నిర్ణయం అప్రయత్నంగా అవిచారితంగా లభిస్తుంది. ఈ విచారణ మనకు అందక పోవుటకు కారణం అహంకారం. అహంకారం భూమిపై ప్రసరించిన మనుజుని నీడ వంటిది. దానిని భూ స్థాపితం చేసే ప్రయత్నం తెలివిలేని పని. ఇండివిడ్యువల్ కు ఆత్మ ఒక విశ్వావరణ. అది స్థూల విషయములకు పరిమిత మైతే అదే అహంకారాత్మ. అంతకంటే లోతుగా ఆలోచించేటప్పుడు అది అంతరాత్మ. నీ అహంకరణ నీ అంతరాత్మకు ఒక ఉపకరణ మనే జ్ఞాన స్థితి కలిగి ఉన్నప్పుడు అది నీ అధీనములో ఉండును. దానినే అంతఃకరణ అనవచ్చును. అహంకరణనే జీవాత్మ అంటారు. జీవాత్మ నీవు వేసుకున్న ఒక చొక్కాయే అని తెలిసినప్పుడు, చొక్కా అందంగా ఉండాలని, ఆ చొక్కాకు మురికి అంటరాదని, మురికి అంటితే మరల ఉతకాలనీ గమనికలో ఉండాలి. మనం ఇంట్లో ఉంటే చొక్కా వేసుకొం, బయటికి వెళ్తే చొక్కా వేసుకుంటాము. మళ్ళీ ఇంటికి వస్తే చొక్కా విప్పేస్తాము. చొక్కా దేనికవసరం. మనమీద మురికి పడకుండా చేసుకోవటానికి. మురికి చొక్కాకు పడుతుంది, అప్పుడు దానిని మార్చుకుంటాము. చొక్కా ఎంత హుందాగా ఉంటే అంత గొప్పతనం మనకు. అందువల్ల చొక్కాను మురికి అంటకుండా, ఉతికినది ఉతికినట్లుగా, ముడతలు పడకుండా అట్టేపెట్టుకోవటం మన కర్తవ్యం. అదే విధముగ అహంకరణను దాని హద్దులలో ఉంచుట దాని లోపల గల అసలు అంతఃకరణకు అవసరము.

ఈ అంతఃకరణకు, అహంకరణకు గుణములు అనేవి ఉన్నవి. ఇవి రెండూ ఉద్భవించినవియే. కానీ కొద్ది తేడా. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు రెంటికీ ఉన్న గుణములు. సృష్టి స్థితి లయ అను గుణములు కూడా ఈ



రెంటికీ ఉన్నవి. కానీ కొద్ది తేడా. **అతఃకరణ అహంకరణను సృష్టించి, ఉండునట్లు చేసి లయమగునట్లు చేయును. అదే విధముగ అహంకరణ కూడా అనేక ఆలోచనలను సృష్టి చేసి వాటిని వ్యవహారింప చేసి వ్యవహారము అయిన తరువాత లయము చేయును. సత్వ, రజ, తమో గుణములు కూడా వీటికి కలవు. ఈ గుణములు** వేరు.ఈ గుణములు లేని స్థితి ఇంకొకటి ఉంటుంది. అదియే ఇండివిడ్యువాలిటీ. అది ఎప్పటినుండో ఉంటూ ఉన్నది. తన పరిపూర్ణత కొరకు నిరీక్షించుచున్నది.

మనము అహంకరణ నే నిజమని, స్థిరమని భావిస్తే మనం అంత వరకే పరిమిత మవుతాం. మన అంతర్ స్థితికి ఎలాంటి ఎదుగుదల ఉండదు. నాకు అంతరముగ స్వస్థానము ఒకటి ఉన్నది దాని ఎదుగుదల కొరకు మనము మన జీవావరణలో అహంకరణాత్మతో పనిచేయుచున్నాము అనే జ్ఞానముతో ఉండి జీవితమును గడిపిన చాలును. అంతియే కానీ అహంకారాత్మను విసర్జించుట కుదరదు. అది ఉండేదే. దానితో పాటు దానికి ఉన్న గుణములు ఉండేవే. అహంకార ఆత్మ ను అణచి ఉంచవచ్చును. దాని యదార్థ మూలాన్ని వెదికి అక్కడ మన గ్రాహ్య స్థితిని ఉంచుట వలన అహంకారాత్మ అణగి ఉంటుంది. ఇదియే ఋజువైన మార్గము. ఇతరములన్నీ అహమ్‌ను విడువని సాములే. ఈ విధానములో అహం తుది దాకా పడిగాపు లుంటుంది. ఈ విధానమును పాటించుటకు ఏ సాధనలు అవసరము లేదు. మనలో ఉన్నది నిత్యమై సత్యమై ఉన్నప్పటికీ మనము దాని వెతుకులాట కొరకు ఎంతో ప్రయాస పడుట విడ్డూరంగా ఉన్నది. మన నైజాన్ని ఏదో కప్పి వేసిందని, ఆ కప్పివేసిన దానిని నాశనం చేస్తేనే ఆ సత్యం లభిస్తుందని భావించటం అవివేకం. జీవం ఉన్నంత వరకు గుణములు ఉంటవి. వాటిలో సత్య గుణ ప్రధానముగ ఎదుగుట కొరకు ప్రయత్నము చేయాలి.

# కర్మావలోకనం

శ్రీమతి యం.శ్యామల
విశాఖపట్నం - 95059 33444

**క**ర్మను గురించి ఆలోచించినపుడు దానికి ప్రేరణ మనలోనే ఉన్నదా లేక గ్రహ నక్షత్రాదుల ప్రేరణ వలన జరుగుతాయా? అన్న ప్రశ్న ఉదయిస్తుంది.

సహజంగా కర్మకు ప్రేరణ జీవుని అధిభౌతిక స్థాయి వలన కలుగుతుంది. అతని ఆత్మ చేతన తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు ఇంద్రియాల ఉద్రేకం ద్వారా ప్రేరణను పొందుతాడు. కొంతస్థాయికి వచ్చాక బుద్ధి ద్వారా ప్రేరణ అందుతుంది. వివేకాన్ని దాటి ఇంకా వున్నత స్థాయికి చేరినపుడు అంతర దివ్యకేంద్రం నుండి అప్రయత్నంగా సృష్టియావత్తుకు సంబంధించిన ప్రజ్ఞ పని చేయటం తెలియవస్తుంది. ఇలా మన పరిణామంలో ఆటవికస్థాయి నుంచి మానసికంగా ఎదుగుదల నిచ్చి సత్య సాధానికి బాటలు వేయటంలో సహాయపడేదిగా కర్మను భావించవచ్చును.

మనకు పూర్వులు నిర్దేశించిన ప్రకారం కర్మప్రేరితాలు- గ్రహాలుగాను, ఫలితాలు అనుభవించేది - జీవుడుగాను చెప్పబడ్డారు. ఆ ఉద్దేశ్యంతోనే గ్రహ నక్షత్రాలకు, వారిని పాలించే త్రిమూర్తులకు శుభకారకాలు చూపే నిమిత్తం పూజలు చేయటం జరుగుతుంది. మానవ శరీర నిర్మాణంతోపాటు అతనికి ఇవ్వబడిన ప్రాణంతో కూడిన బహుముఖ ప్రజ్ఞలు గ్రహరాశుల ఆధీనంలో ఉండి అవి అనుమతించిన మేర రావటము కారణం కావచ్చు. అలా చూసినపుడు కర్మలన్నీ సామూహికమే!

అప్పుడు వ్యక్తి - కర్మను వేరు చేయలేము. వ్యక్తిని బద్ధుణ్ణీ చేయలేము. అయితే ఇక్కడ మనం తప్పించుకోలేని చిక్కు ఏమంటే అన్నీ ఇవ్వబడినవే అయినా స్వతంత్ర్యంగా నడవగల మనస్సును సాధనంగా ఇచ్చారు. ఇది ఇంద్రియాలకు లోబడి నడచినపుడు కర్మకు బందీగాను, అతీంద్రియంగాను పరమ భాగవతీయ గతిలో ఉన్నపుడు సర్వజ్ఞత్వం గల ఆత్మగాను అదే శోభిస్తుంది. రెండు పొసగని



వాటిని కలిపి ఇమడ్చటమే సృష్టికర్త అపురూప చమత్కారం.

అలా మనం చివరికంటూ వెళ్లితే వేరు భావమే కర్మకు కారణంగా తోస్తుంది. ఆది తత్త్వము తానుగా సృష్టికార్యానికి పూనక మైనర్‌ట్రిపుల్ ద్వారా నడిపినందువల్ల వారిలో సృష్టి విభాజ్యానికి పూనుకొన్న వేరు భావము మానవత దాకా వచ్చింది. ఇది పోవాలంటే we are reflection of one lifht (ఇంకా deepగా వెళితే one point pure consciousness అని తెలియాలి. నిజానికి co-operation and co-ordination among all beings in creation అనే దానికోసం కర్మను ప్రకృతి రూపంలో ప్రేరేపించినది ఈశ్వరతే! కర్మే లేకుంటే సృష్టి వ్యర్థం కద! అలా చూసినపుడు continuity of creation సృష్టిసాగుదల అయ్యేటట్లు చేస్తున్నది కర్మే. లేకుంటే చైతన్యానికి అర్థమే లేదేమో. మనలో రెండు వేరువేరుగా తోస్తూ ఒక దానిపై ఒకటి ఆధారపడే అంతర్ బహిర్ వికాసాలను (spirit and matter) ముడిపెట్టి అనంత లీలా వినోదాన్ని పంచే సాధనము కర్మే! ఈ కర్మ సాధనము ఎంత అపురూపమైనదంటే కోడిగుడ్డులో తయారవుతున్న కోడిపిల్లకు పైన పెంకు రక్షణ కల్పించినట్లుగా మనం పరతత్వము వైపుగా పురోగమించేందుకు దోహదపడుతుందే తప్ప మనకు అడ్డంకి కాదు అన్నారు పెద్దలు.

ఇక మనం కర్మ చేయాలి అంటే ముందు కారణాలు కనపడాలి. అపుడే కర్మ చేస్తాము. అలా కారణ ప్రేరితంగా సృష్టి నడుస్తుంటుంది. మన చుట్టూ ఒకే రకమైన వాతావరణం వున్నా కారణాలను విశ్లేషించటంలో మనం చూపే తేడాల మూలంగా కర్మలు భిన్న ముఖాలయ్యాయి. ఈ కారణాలను వ్యక్తికి వ్యక్తికి మార్పుగా గోచరించేటట్లు కల్పించగలగటమే గ్రహాల ధర్మవిధి. గ్రహాలకు ఈ బాధ్యత ఎందుకివ్వబడింది అంటే సృష్టిధర్మాలు నిర్వహించటానికే అనుకోవచ్చు.

త్రిగుణాల నిష్పత్తిలో తేడాలను ఒడుపుగా వ్యూహాలుగా అల్లి వాటిని కాలానికి అనుసంధానించి సాగే సృష్టి క్రీడ రసరమ్యంగాను, ఉన్నతంగాను వుంటుంది. జీవుడు కారణాల ననుసరించి ఫలితాన్ని ఆశించి పనిచేసినపుడు, వీడు ఆశించినట్లుగాక అప్పటికి తగిన విధంగా దిగివచ్చిన 'పరిణామాలు' "end

results”ను ఇలాగే వుండాలని నిర్దేశించటంకాని, వాటిని నిగ్రహించటం కానీ వాడివల్ల కాదు. అప్పుడు ఆ పరిణామాలే అతనిని నడిపే ప్రభువులవుతాయి. శ్రీకృష్ణుడు కర్మలు చేయటం మీద అధికారం వుంది కాని ఫలితం మీద లేదు అన్నాడంటే ఇదే!

ఒక పనిని చేయటానికి తగిన ప్రేరణను, కారణాలను సమకూర్చిన ప్రకృతి అది చెయ్యాలా వద్దా అనే నిర్ణయాధికారాన్ని జీవునకు ఇచ్చింది. ఆ ‘అధికారాన్ని’ నువ్వు గ్రహాలకు ‘అప్పచెప్పి’ అవి చెప్పినట్లు నడుస్తావా లేక నీ సంకల్పాలను దివ్య సంకల్పాలతో అనుసంధానించి నడుస్తావా అనేది నీ ఇష్టమే! ఇక్కడ చిక్కంతా మనస్సుతోనే. సహజంగా మనం క్రిందిస్థాయి మనస్సుతోనే పనులు కానిచ్చేస్తాం. గ్రహాలు, రాశులు ఇక్కడ వరకు పనిచేస్తాయి. చేయగలవు. అలా వీటికి మనకు link continue అవుతుంటుంది.

అలాకాక మనస్సు ఊర్ధ్వముఖమై ఉద్దీపన పొందిన కొలది ప్రజ్ఞా తత్వము పరమతేజోమయ దివ్య ప్రభావ కేంద్రాలు కర్మ తిమిరాలను దహించి వేస్తాయి. మనస్సు వినిర్మలమయి సర్వము ఆత్మగతమయినపుడు గ్రహాలను త్రిమూర్తులను దాటి అన్నిటికి మూలమయిన originకు link అవుతుంది. అపుడు ఈ క్రింద rules ఏమీ పని చేయవు. మనలో గ్రహ ప్రేరితంగా నడవటానికి తగిన activity energy centres వున్నట్లే, మన బుద్ధిని వికసింపచేసుకొని సృష్టి క్షేమాన్ని వహించాలని అనుకొన్నపుడు అందుకు కావలసిన సంకల్పసిద్ధి అనుగ్రహింపబడి గ్రహరాశుల ప్రభావానికి లొంగని ధీ శక్తి ప్రచోదితాలయిన divine centres మన ‘లోనుంచి’ radiate అవుతాయి.

మిగతా . . . . మా రాబోవు సంచికలో



# మనయోగము- పారిభాషక
## Hot - Heat - Fire

. . . . గత సంచిక 2013-6 తరువాయి

హాట్ - హీట్ - ఫైర్ : వెచ్చదనము - వేడిమి - అగ్ని:

ఈ మూడు పదములు ఒకే రకముగ ఒకే విషయమును సూచించిననూ కొద్ది తేడా ఉన్నది. ఇవి విశ్వములో ఏవిధముగ ఆవిర్భవించినవనే విషయమును తెలుసుకొనవలసి ఉన్నది. వీటి ప్రమాణములను కొలవ వలయుననిన డిగ్రీలను వాడుదురు. ఇది వేడిమి యొక్క వివిధ స్థాయిలలో గల ప్రకంపనల తీవ్రతలను నిర్ధారణ చేయు స్థాయిలు. సూర్యుని నుండి వచ్చు కిరణప్రసారముల వలన సూర్యకుటుంబములో వేడిమి ఉత్పత్తి యగును. ఈ విశ్వములో వేడిమికి కారణము విశ్వములోనికి ఇండివిడ్యువల్స్ నుండి యైర్ ఎస్కేప్‌లుగా వచ్చిన ఎనర్జీ ఫారమ్స్ వలననే. ఇవి యైర్ ఎస్కేప్ లు అంటే వీటి మూలములు ఎనర్జీ సోర్స్ లు అన్నమాట. ఈ విశ్వములోనికి అవి వచ్చినప్పుడు ఎనర్జీ సోర్స్‌లు మాత్రమే. ఇవి ఎనర్జీలుగా ఉన్ననూ అతి చల్లటి ఆవరణ నుండి వచ్చిన ఎనర్జీ సోర్స్ ఆవరణలు. ఇవి విశ్వములో శ్వాన్‌లుగా(తెల్లని హంసలుగా) విశ్వావరణలో వ్రేలాడుచూ తిరుగు అస్థిత్వములు. ఇవి విశ్వములో పరిణామముకొరకు మెర్క్యురీ ప్రాపర్టీ కలిగి సంకోచ వ్యాకోచములు కలిగి తిరుగుచున్నవి. ఇవి కుంచించుకొనుట వలన వీటిలో వేడిమి ఉత్పత్తి అయినది. ఇవి అనేకములుగా వేగవంతముగా తిరుగుట వలన, ఒకదానికొకటి తగులుచూ తిరుగుట వలన వీటి బాహ్యమున కూడా వేడిమి ఉత్పత్తి అయినది. ఇవి తరువాతి స్థాయిలో విశ్వావరణలో మాంగీలు అగుట వలన విశ్వము మొత్తము ఒకే గుంపుగ అగుట వలన వాటిలో ఏర్పడిన వేడిమి సంకోచమునకు గురి అగుట వలన ఆ విధముగ ఉద్భవించిన వెచ్చదనము వేడిమిగను, వేడిమి

అగ్ని గను అయినది. ఆ అగ్ని యే అనేక ప్రాంతములలో అనేక గోళములుగ విశ్వములో ఏర్పడినది. ఈవిధముగ ఏర్పడిన వేడిమిని అతి చల్లదనము నుండి అతి వెచ్చదనము వరకు మనము విశ్వములో గమనించ వచ్చును. శాస్త్రజ్ఞులు అత్యధిక ఉష్ణోగ్రతను-10**+34**గను అత్యల్ప ఉష్ణోగ్రతను 10**-34** కొలవగలిగిరి. విశ్వావిర్భావము ఉష్ణోగ్రత లేని స్థితిలో మొదలయినది. అక్కడ ఎనర్జీయే ఉన్నది కానీ ఉష్ణోగ్రత లేదు. ఈ హీట్ అనేది ఒక అస్థిత్వము యొక్క ఎనర్జీని కొలుచుటకు ఉపకరించును. ఈ ఉష్ణము హయ్యర్ ఎనర్జీ లెవెల్స్ నుండి లోయర్ ఎనర్జీ లెవెల్స్‌కు ప్రసరించును. ఎనర్జీ ఒక విధానము నుండి ఇంకొక విధానమునకు మార్పు చెందకలదు. మెకానికల్ ఎనర్జీ హీట్ ఎనర్జీగా కన్వర్ట్ అవగలదు. హీట్ అనేది ఒక ద్రవము మాదిరిగా నీరు పల్లమెరుగు లాగా ప్రవహించగలదు. ఇది దాని స్వభావము. ఈ స్వభావమును సైన్స్ డిఫైన్ చేయుటకు కష్టపడుచున్నది.

హీట్ అనేది పంచభూతములలో ఒక ఎలిమెంట్. ఇది కాస్మిక్ లైఫ్ తో ఏర్పడి దాని ద్వారా స్రవించుచున్నది. దాని కదలికయే దీని మూలము. యూనివర్స్‌లోని కదలికలకు ఇది కారణము. ఇది ఒక లైఫ్ సోర్స్ నుండి వచ్చుచున్నది. ఇది దాని ఆదిలో చల్లగనే ఉన్నది. కానీ యూనివర్స్‌లో వేడిగా రూపాంతరము చెందినది. ఇది వాస్తవముగా ఒక ఎనర్జీ లక్షణము అయి ఉన్నది.

**The secret Dctrine states that from primordial chaos came forth a fire that was cold, formless and luminous -essential consciousness substance. This is Teijasa- a devine conscios substance. The first manifested hot fire and flames issued at a much latter stage in manifestation. It is life and death, creator and re-creator. This is origin and end of every material thing.**



ఈ ఫైర్ గురించి సీక్రెట్ డాక్ట్రే లో ఈ విధముగ చెప్పబడినది. ఆదిమములో జలస్థలాదులు మిశ్రమముగా ఏక సంకరముగా కలగూరగంపగా, తలతోక లేక పడి ఉన్నప్పుడు, ఈ ఫైర్ అనేది వచ్చినది. అప్పుడు అది చల్లగా ఉన్నది. అప్పుడు దానికి రూపము లేదు. అప్పుడు అది ప్రకాశ వంతముగ ఉన్నది. అది ఒక దివ్య మైన కాన్షస్‌నెస్ గా ఉన్నది. చాల కాలము తరువాత ఫైర్ అనేది వ్యక్తమైనది. ఆ ఫైర్ చావు పుట్టుకలకు కారణము. అదే సృష్టికి మూలము. అదియే దృశ్యమాన జగత్తుకు అంతిమ దశ.

మాస్టరుగారి ప్రకారము తర్వాతికాలములో ఈ ఫైర్ కొన్ని సెల్స్ గా అయినది. దానికి ఒక రూపము ఇవ్వబడినది. అదియే కుండలినీ ఫీటర్ అయినది. మాస్టరుగారి ప్రకారము కూడా జీవ సృష్టికి మూలము ఫైర్ అని ఉన్నది. మానిఫెస్టేషన్ అనేది ఇంకా చాల లోతైన విషయము.

ఈ ఫైర్ రెండు రకములు. హీట్ ఫైర్, కోల్డ్ ఫైర్. రెంటిలో ఎనర్జీ కలదు. హీట్ ఫైర్‌లో ఎనర్జీ, హీట్ స్థాయినిబట్టి పెరుగుట తరుగుట ఉంటుంది. కోల్డ్ ఫైర్ లో కూడా ఎనర్జీ స్థాయిలు ఉన్నవి. అవి ద్రవ్యరాశి సూక్ష్మతను బట్టి పెరుగుతవి. ద్రవ్యరాశి సూక్ష్మతనుబట్టి వాటి చలన సామర్ధ్యము దానినిబట్టి ఆ అస్థిత్వ క్రియా విధాన స్థాయి పెరుగుతంది.

కోల్డ్ ఫైర్ కు హీట్ ఫైర్ కు గల తేడా ఈ మధ్య శాస్త్రజ్ఞులు చేసిన ఎక్స్పురిమెంట్ ద్వారా బాగా అర్ధమగును. అదేమిటో చూద్దాము.

క్వాంటమ్ గ్యాస్ బిలో ఎబ్సల్యూట్ జీరో :

**3-1-2013 Zeeya Merali**

మొట్టమొదటి సారిగా సైంటిస్టులు ఎటామిక్ గ్యాస్ ను సబ్-ఎబ్సల్యూట్ జీరో టెంపరేచర్ కు ఫ్రీజ్ చేశారు. ఆ స్థాయిలో అసలు శబ్ద తరంగములు ఉండవు. అక్కడ ఎనర్జీ అసలు ఉండదు. అది ఒక

హెల్ లాంటిది. ఈ ప్రయోగము కాస్మొలాజికల్ మిస్టరీలకు తెరదించుటకు ఉపయోగపడుతుంది, అని అనుకుంటున్నారు.

లార్డ్ కెల్విన్ అనే ఆయన **1800** సం॥లో ఎబ్సల్యూట్ టెంపరేచర్ గురించి వివరించారు. వారు చెప్పిన ప్రకారము ఎబ్సల్యూట్ జీరో వద్ద అనగా **-273** డిగ్రీలవద్ద కంటే తక్కువ చల్లదనము ఉండదు. ఎబ్సల్యూట్ జీరో వద్ద థీరిటికల్‌గా ఏ గ్యాస్ పార్టికిల్స్ కైనను ఎనర్జీ అనేది అసలు ఉండదు. అనగా అక్కడకు చేరుట కుదరదు కాబట్టి ఊహించుట జరిగినది. అందుకనే థీరిటికల్‌గా అన్నారు. ఆ స్థాయికి కొద్దిగా పైన అతి తక్కువ సాధారణ ఎనర్జీలు పార్టికిల్స్ కలిగి ఉంటవి. అనగా **272.9..** వద్దనే కొద్దిపాటి ఎనర్జీలు కలిగి ఉంటవి.

**Schnedider** మరియు ఆయన స్నేహితులు క్వాంటమ్ గ్యాస్‌లో పార్టికిల్స్‌ను లేజర్, మాగ్నెటిక్ ఫీల్డ్‌లు ఉపయోగించి ఒక విధమయిన మూస **(Lattice structure)**లో ఉంచిరి. ఆ గ్యాస్ ను చల్లబరచుచూ పోగా సబ్ ఎబ్సల్యూట్ జీరో వద్ద ఆ మూస చెడ కుండా ఒక పార్టికిల్‌ను ఇంకొక పార్టికిల్ దూరముగ విసురు స్థితికి (రిపెల్ చేయు స్థితికి) చేరినది. అనగా ఇంకా చల్లబరచిన అవి ఆ మూస నుండి విడి పొవుననమాట. ఆ మూస విడిపొయి విడిపోని స్థితిలో మాగ్నెటిక్ ఫీల్డ్ ను ఎడ్జస్ట్ చేసి ఒక దానిని ఒకటి ఆకర్షించుకొనునట్లు చేసిరి. అప్పుడు ఆ మూస సడెన్‌గా వాటికి ఉన్న లొయెస్ట్ ఎనర్జీ స్థితి నుండి రివర్స్ అయినది. ఆ మూస హయ్యస్ట్ పాజిబుల్ ఎనర్జీ స్టేట్‌కు(అత్యున్నత ఎనర్జీ స్థాయికి) వచ్చినది. దీనిని **Schnedider** ఈ క్రింది విధముగ వర్ణించినారు.

ఒక పెద్ద వాలీ(లోయ) హిమాలయ పర్వతములలో ఉన్న లోయ లాంటి లోయ (షుమారు **10** వేల అడుగుల లోతు లోయ) లో క్రింది భాగమున తిరుగుచున్న వ్యక్తి అకస్మాత్తుగా ఆ లోయ



పైభాగమున తిరుగుచున్నట్లుగ కనిపించుటగా వివరించిరి.

అనగా లోయస్ట్ టెంపరేచర్ లో సూక్ష్మాతి సూక్ష్మ ఎనర్జీతో ఉన్న అస్థిత్వము ఇంక ఫర్దర్‌గా చల్లబరచగా ఎబ్సల్యూట్ జీరో స్థాయికి చేరుతుందనగా దాని ఎనర్జీ లెవెల్ అసలు లేని స్థాయినుండి అత్యున్నత స్థాయికి చేరినది. ఇది ఎట్లు సంభవించినది?

మనయోగములో కోల్డ్ ఎనర్జీ వేరు, హీట్ ఎనర్జీ వేరు అని చెప్పుకున్నాము. కోల్డ్ ఎనర్జీకి ఒక పొరగనే హీట్ ఎనర్జీ ఏర్పడినది. ఆ కోల్డ్ ఎనర్జీలో కూడా అనేక దశలు ఉన్నవి. ఆ అనేక దశలు కుంచించుకొని కుంచించుకొని అనేక ముసుగులతో,అనేక బోర్డర్స్ కలిగి ఉన్నది. కోటానుకోట్ల స్థాయినుండి **100** స్థాయికి దిగి వచ్చిన స్థాయియే కాస్మిక్ ఫీల్డ్. ఈ స్థాయిలలో కూడా జీరో స్థాయి కంటే తక్కువ స్థాయి లో నే జీవావరణ ఉన్నది. ఈ జీవ పొర కోల్డ్ ఎనర్టీ స్థాయికి ఒక పొరగా ఉన్నది అని చెప్పుట జరిగినది. ఇవన్నియును విశ్వములో ఉన్న రహస్యములు. ఆ ఎనర్జీ స్థితి జీవావరణలోనికి వచ్చుట కుదరదు. వచ్చినచో జీవావరణ బాంబ్ బ్లాస్ట్ అయినట్లుగా బ్రద్దలవవలసి ఉంటుంది. అందువలన ఆమ్నీ పొటెంట్ మాన్ ఫారమ్ ఈ జీవావరణలోనికి వచ్చుట కుదరదు.

ఈ ఎక్పరిమెంట్ వలన మన యోగమును అర్ధము చేసుకొనుటకు అవకాశము కలిగినది. ఈ విషయమును సూక్ష్మముగ అన్వయించుకొని మన యోగమును అవగాహన చేసుకొనవలసి ఉన్నది. మన యోగములో చెప్పినట్లుగా జంప్‌కిల్ ప్రాపర్టీ వల్ల కాన్షస్‌నెస్ ఒక స్థాయినుండి ఇంకొక స్థాయికి దుమికి చేయు పనులు ఎంత శక్తి వంతముగ ఉండునో ఈ ప్రయోగము వలన మనకు అర్ధమగుచున్నది. ఇది మెటీరియల్ థింగ్ కు అంతము విశ్వము కాదు అని అర్ధమగుచున్నది. ద్రవ్యరాశి అంటే మనము చూచు జీవావరణ లేక అగ్ని ఆవరణ అంతము కాదు అని అర్ధమగుచున్నది. ఇది చాల లోతైన విషయము సూక్ష్మముగ ఆలోచించవలసినది.

# గ్రంథ పరిచయము

కాంతికిరణాలు(శ్రీపోచిరాజుశేషగిరిరావుగారి డైరీ) దీనిని గ్రంథముఅనుటకంటే ఇది శ్రీ పోచి రాజు గారి యోగవిశ్లేషణ అనవచ్చును. ఇందులో శ్రీమల్లాదిపున్నయ్యగారి పదార్చనము 4పెజీ లలో పొందు పరచినారు. ఈగ్రంథము చదువుటవలన మనకు వారి లాగ మంచివారుగా మసలటానికి మాస్టర్ సి.వి.వి గారి యోగం చేసుకొనుటవలన కలుగు ఆత్మవికాసంకు, యోగంలో జరుగు వర్కింగ్స్ గురించి వీరిడైరీలలో వివరించియున్నారు. కానీ వీటితో పాటు యోగావిషయములు కొన్ని వివరిస్తే ఇంకాబాగుండేది. వీరిడైరీలన్నీ కూడా రెండంశాలతోనే ఎక్కువ కూడి యున్నవి. మాటి మాటికి వీరిని సోకిన శారిరక వేదనలు, యోగసాధనలో స్థూల శరీరం లో జరిగిన ఏక్షన్లు, అలాగే వీరి యోగనుభావాలు గురించి వ్రిసారు. వీరికి శ్రీకొత్త రామ కోటయ్య గారి తో గల అనుభవాలు, వారి తో సాగించిన యోగప్రయాణము, వీరు వ్రాసిన సావిత్రి రచనలో శేష గిరిరావు తోడ్పాటు. మొదలగువి పొందు పరచి యున్నా రు. ఆలాగే వీరికి శ్రీఇ.కే గారికి, శ్రీప్రభాకరశాస్రి గారికి, శ్రీ రామకోటయ్యగారికి, సంభందించిన అనుభూతులు సాక్షాత్కరిస్తుంటాయి. వీరిడేరీలలో ఆనందలోక విహారము, కాంతివిస్తార దర్శనము, మామూలు భౌతికజీవిత మెంత సత్యమొ ఆంతకంటే ఆత్మజీవనం, ఆధ్యాత్మికజీవనం వేలరెట్లు సత్యమని మనకుతెలుస్తున్నది. శేషగిరిరావు గారు ఈడైరీలను జనవరి26, 1944 నుండి మొదలు పెట్టి యున్నారు.

డైరీలనగా సామాన్యముగా మనము వ్రాసికొనెడు దైనందిన వ్యాపార లావాదేవిలు, ఇతరబందములు పుర్తిగా భిన్నమైనవి వికాసమునకు తోడ్పడునటువంటి సంఘటనలు మాత్రమే మనముందు ఆవిష్కరించారు. పేజినం-5, నిద్రాయోగం, ఇందులో వీరికి జ్వరంరావటం, జ్వరం కుదుటపడటం, తరువాత శ్రీశాస్త్రిగారు వీరికోర్కె మేరకు నిద్రను అనుగ్రహించియున్నారు. అంతకుముందు నిద్రలేమితొనున్నవీరు



వారివాక్యములనువిన్నతరువాత ,శ్రీశాస్తిగారన్నప్పటి నుండి నాకు నిద్రరాసాగింది. ప్రతిరోజు నాటినుండి 16గం లకు తక్కువకాకుండ మైమరచి నిద్రించేవాణ్ణి. అనివ్రాసుకున్నారు. శ్రీవారికడ ట్రీట్‌మెంటు పొందుతున్నప్పుడు అంతకుముందు శరీరాన్నంటి పెట్టుకున్న అజీర్ణవ్యాధి బయలుబడుట వాటి నివారణ నాకు స్వానుభవమే.

శ్రీచరణస్పర్శ - సామాన్యముగా సాధకులు వారిగురుదేవుల అనుగ్రహము కొరకు వారిస్పర్శను పొందుటభాగ్యముగా తలచుదురు వారు స్పర్శించిన తోడనే మటుమాయ మయ్యేడివి. అలాగే శేషగిరిరావుగారి అజీర్ణభాధను శ్రీవారు తన పాదస్పర్సతో తీసివేయుట వివరించియున్నారు.

పేజి నం.24

వీరి విచిత్రఅనుభూతిని వర్ణించియున్నారు. గుండెకొట్టుకొనుటఆగిసోవుట మాష్టరుగారిని ప్రార్దించుట ఆశ్చర్యకరముగా బాధతగ్గుట వర్ణించియున్నారు.

పేజి నం 34

గాంధీజీ హత్య స్పందన - ఈరోజు మంగళవారము హైస్కూలులో ఉన్నాను అప్పటికి బాపుజీ నిర్యాణం చెంది ఐదురోజులు అయినది. నామనస్సంతా భాదతోనిండి యున్నది. కన్నులు మూసికొనియున్నాను. అంతలో పెద్దవెలుగు వెల్వడి గదియంతా తేజోమయమై ఆవెలుగుచాలులో మహాత్ముని మృతశరీరము కనబడినది. భాదతోవిలవిల్లాడితిని. కొంత తడవైన తరువాత నిమ్మళించినది.

**గురుదేవులలేఖ, 1-08-1949**

శ్రీప్రభాకరశాస్త్రి గారిలేఖ వీరికి కల్గిన గుండె సంభందిత వ్యాధి, వారి పరామర్శ వ్రాసియున్నారు. మరుగైన గురుదేవులు శ్రీశాస్త్రి గారు ది 29.8.1950 మంగళవారం మధ్యాన్నం 1.20 నిమిషములకు తిరుపతిలో భౌతికంగా తనువు చాలించారు. ఈవార్తవిన్న శేషగిరిరావుగారి హృదయ స్పందన సర్వం దుఖ మయం అని బుద్దుడు చెప్పిన వాక్యములు వారికి అనుభవంలోనికి వచ్చినట్లు వ్రాసియున్నారు. గురువుగారు భౌతికంగా లేనప్పటికి గురువుగారు

జీవించి యున్నట్టుగానే ఏక్షన్స్ జరుగుతున్నవి. వారిని స్మరించుకుంటు ప్రేయరు చేసుకుంటే రుగ్మతలు తొలుగుతున్నాయని వీరు చెప్పినది గమనార్హం.

48పే. వీరికి శారీరక అనారోగ్యం కల్గటం వీరు చాలా బాధపడ్డారు తరువాత వారి పరిస్థితి ఎలాఉందంటే - శరీరం బాగా నీరసంగా ఉండటం ఒక్కరు బయటకు వెళ్ళలేని స్థితి. తరువాత యుక్శాల ప్రయాణం. అలాగే అమ్మగారి దర్శనం, తరువాత ప్రేయరులో కూర్చోటం, వర్కింగ్స్, తరువాత ఆరోగ్యం చేకూరడం చాలా బాగా వర్ణించారు.

61పే. 2.11.58 శ్రీరామకోటయ్యగారి లేఖ గాంధీ జయంతి గురించి,వీరు ఆపండుగను జరుపు కోవడం వగైరాలు అందులో వ్రాసి యున్నారు.

పేజి 86. 17.3.1984 న ఉదయం ప్రేయరులో బ్లాక్‌బోర్డు తో ఇ.కె గారి ఫోటో పదే, పదే కనపడ సాగింది. వారుబౌతికంవదిలినట్లు భావన. 6.45ఉ వారుభౌతికంవీడినట్లు వార్త. ఇది ఒక యోగ ప్రక్రియ. మహాను భావులు శరీరం చాలించేటప్పుడు వారిఅనుంగుశిష్యులకు సూత్రప్రాయంగా తెలియచేస్తారు. గురువుగారు భౌతికంగా శరీరంవదిలి పెడతారనంగా విజన్‌లో కనుపించి సూచనలు ఇచ్చారు.

ది10.2.1991 న వారు గుంటూరుకు ట్రైను లో వెళ్ళుతున్నప్పుడు శ్రీతాతగారు సాయంత్రం 7గం సమయములో పిడుగురాళ్ళ వద్ద బౌతికంగా శరీరం చాలించారు. దానికి శేషగిగిరావుగారి స్పందన, వీరు పడినబాధ వివరించారు. వీరుస్వతహాగా మంచికవులు కావడంచేత ఈ డైరీలలో అంతా పద్యాల మయంగా ఉంటుంది, మొత్తంగా ఇది యోగాసాధకులకు ఒక సూచిక కాగలదు.

ప్రతుల కొరకు: శ్రీపోతరాజు సంజీవరావు, సెల్ నెం. 9848024323. వెల: రు.30/-

పరిచయ కర్త : అక్కిరాజు అచ్యుత రామ శర్మ



# ప్రత్యేక సాధన దినములు

పిడుగురాళ్ళ యోగాస్కూల్ లో యోగసాధనకు పాటించు ప్రత్యేక సాధన దినములు. సూర్యోదయం సమయములో ఉన్న తిధిని ఆరోజు తిధిగా తీసుకొనుట జరిగినది. ఈ క్రింది రోజులలో ప్రత్యేకముగా అయా కోర్సులను చేయుదుము. ప్రతి రోజూ తిథి, వార, నక్షత్ర, రాశులకు సంబంధించిన నామములను చేయుట జరుగును.

| | | | |
|---|---|---|---|
| First full moon & first new moon courses | chaitram | Sravanam | Margasiram |
| Second F.M &second N.M. | vaisakham | Bharapadam | Pushyam |
| Third F.M. & third .M. | Jestam | Aswvayujam | Magham |
| Fourth F.M. & fourth N.M. | Aashadam | Kartheekam | Phalgunam |

| | | |
|---|---|---|
| 01-5-2014 | శనివారం | కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్ |
| 14-5-2014 | బుధవారం | పౌర్ణమి - 2వ ఫుల్ మూన్ కోర్స్ |
| 21-5-2014 | బుధవారం | ధనిష్ట నక్షత్రం |
| 28-5-2014 | బుధవారం | అమావాస్య - 2వ-న్యూ మూన్ కోర్స్ |
| - డిటో- | | కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్ |
| 29,30,31, మే- 2014 | | మే-కాల్ కాన్ఫరెన్స్ |
| 13-6-2014 | శుక్రవారం | పౌర్ణమి - 3వ-ఫుల్ మూన్ కోర్స్ |
| 18-6-2014 | బుధవారం | ధనిష్ట నక్షత్రం |
| 24-6-2014 | మంగళవారం | కృత్తిక నక్షత్రం - అరుంధతి రెగ్యులేషన్స్ |
| 27-6-2014 | శుక్రవారం | అమావాస్య - 3వ-న్యూ మూన్ కోర్స్ |
| 12-7-2014 | శనివారం | పౌర్ణమి - 4వ-ఫుల్ మూన్ కోర్స్ |
| 15-7-2014 | మంగళవారం | ధనిష్ట నక్షత్రం |
| 26-7-2014 | శనివారం | అమావాస్య - 4వ-న్యూ మూన్ కోర్స్ |